12 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152

జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
(A National Kisan Weekly)

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 12 | శుక్రవారము : నెల్లూరు : 7—3—41 | సంచిక 10



మునిసిపల్ పన్నుల తుపాను

ఒక మనిషికి ప్రఖ్యాతి వచ్చేదానికి ఎన్నో మార్గాలున్నవి. దీంట్లో మంచికి చెడ్డకు అట్టే భేదంలేదు. రోమునగరం భస్మం అయిపోతుంటే, ఫిడేలు గానంలో లోల్యుడైన నీరో చక్రవర్తి; పేరు స్థిరస్థాయిగావుండాలని ఒక దేవాలయాన్ని తగులబెట్టిన ఒక గ్రీకు దేశీయుడు, మనుష్యుల మ్రింగే మన వాతాపి మొదలైనవారు ఒక గణం; మంచిపేరు తెచ్చుకొన్న కష్టజీవులు ఇంకొక గణం.

వెన్నెల చీకట్లమాదిరి రెండూ ఒకరే సంపాదించుకొనే ఎం. ఎల్. రాయి, కట్టమంచి రామలింగారెడ్డి గణానికిచెందినవారే మన మునిసిపల్ కమీషనరు అన్న దేవుల రామచంద్రారెడ్డి తహసీలుదారునివారు. గఫూర్ సాహెబ్‌కు అతీర్ణం అయిన లక్షరూపాయలపుణ్యాన "అయ్యోపాపం! నాలుకలేనివాడు-మంచివాడు" అని పరిపరి విధాల సానుభూతికి పాత్రుడైనాడు. ఇప్పుడు కమీషనరుగా ఇంటి పన్నులు హెచ్చించినందున ఆ నెల్లూరునోళ్లే యీదినం, నరంనరము— రోమకూపం కూపం పట్టి మాస్తున్నారు యీయనను. పూర్వదినాలమాదిరి మాటలకు మంత్రశక్తి వుండివుంటే రామచంద్రారెడ్డిగారింట్లో యిరువైవేలమంది జనాభావుండి పాకిస్థాన్‌వారికి వదురు బుట్టించేది. అసలు శూద్రుల తిట్లు "పుత్రపౌత్రాభి వృద్ధిరస్తు" ఆ నేదీవనలు —వెధవ, ముండా అనే బ్రాహ్మణుల తిట్లు శాపాలు. ఇప్పుడు బ్రాహ్మణులుకూడ శూద్రుల తిట్లకు రావడం, కమీషనరుకుపోయే ఆకాశరామన్న జాబులలోగూడ వీటినేవుపయోగించి శూద్రుల హక్కులను ఏక్రోచ్ చేస్తే, మైనారటీ హక్కుల రక్షణక్రింద జిన్నాతో—ద్రావిడస్థాన్ క్రింద 'పెద్దాయన' రామస్వామినాయకరతో మహాజరు పంపుకోవలసివుంటుంది.

ఇక అసలు సంగతికి వస్తాం! నెల్లూరు మునిసిపాలిటీని 1వ తరగతి మునిసిపాలిటీచేసి ఖ్యాతిని (యుద్ధనిధి పనూళ్లదికాక) సంపాదించుకోవాలని గాబోలు కమీషనరు రెడ్డిగారు "వరుస వాయి" లేకుండా యీడ్చికుక్కేవారు ఇంటి పన్నులు. న్యాయమైనచోట హెచ్చించ దనిలేదనముకాని, ఒక నీతి ఒక నియమమువుండి.— దేశకాలానుగుణ్యంగా—ఆయా యింటికి తగిన పన్ను వెయ్యాలని మావాదన. ఇక రెడ్డిగారు పొలుమూలలేకుండా దుక్కి పాగించివారు. 3-0-0 ల యింటికి 12—0—0, 14—0—0 ల యింటికి 32-0-0, ఇట్లా నూటికి 300 వందల హెచ్చింపు సాధారణంగా కనబడుతున్నది. ఇది అశాస్త్రీయం! రెడ్డిగారి నెల్లూరుకు కీడుచేసినవారౌతారు. ఎట్లయినా—ఆఫీసులో యివన్నీ ఎగిరిపోయేటివిగావి. అప్పుడు రెడ్డిగారికి దక్కేమిగిలినది తిట్లవానలో స్నానమాత్రమే! లేక ఒక పద్ధతిపైన 'నూటికి ఇంత' అనే కొలతలో పోయివుంటే వూళ్లో యింతగలభావుండదు గదా, మునిసిపాలిటీకూడలాభ పడేది.

ఎట్టి మార్పులుగాని, ఎట్టి అభివృద్ధిగాని (అటు బాడుగలో - ఇటు కట్టకములో) లేనియింటికి 14-0-0 నుండి 32-0-0 చేయడం అధికార దుర్వినియోగంకాక వేరొకటి అవుతుందా? ఆ పన్ను శాస్త్రీయమౌతుందా? కోర్టుకుపోతే నిలుస్తుందా? ఇక ఎందుకు యీ అనవసర ప్రయాస కమీషనరుగారికి. నూటికి ఏ 5 దో వేసి పాలనాదక్షత చూపివుంటే రెడ్డిగారు రాణించేవారు. కొందరు సాహెబులఇండ్లకు - రెడ్లయిండ్లకు - మాలప్పేటలో కొన్నియిండ్లకు చాలా స్వల్పమైన హెచ్చింపు కనబడటం ఇన్సిడెంటా? లేక ఆక్సిడెంటా?

దొంగా దొంగే !!

మిత్రుని హితవు:-ప్రతిష్టకు ప్రాకులాడకుండా అంతా బాగాయోచించి, అప్పీలుమీద మీరే తగ్గించి, న్యాయాన్ని కలిగించండి; నీకీర్తికళంకం మాసిపోతుంది. అనవసరంగా అపీలుకమిటీకి పేరుప్రతిష్ఠలు కూర్చబాకండి.

★

హరిశ్చంద్ర పాకిస్థాన్

బుతుధర్మం ఎక్కడా తప్పదు. ఇది పాకిస్థాన్ దినాలుకదా, అందుకనే మొన్న పాదలకూరు రెడ్‌క్రాసునాటకంలో హరిశ్చంద్రుని పాత్రను రెండుగా భాగించి, కోట శీనయ్య - ముం. వె. నరసయ్య పంచుకొన్నారు. చంద్రమతివేసిన నగరాజకుమారి ఏమీ అభ్యంతరపెట్టలేదులెండి.

అధ్యక్షతవహించిన గూడూరు గెలిటీగారు "Pakistan in Practice Harischandra dividend" అని జిన్నాగారికి జాబువ్రాస్తే బాగుంటుందేమో!

★

వాహినివారి దేవత.

వాహినివారు ఏది ఎట్లున్నా ఫిలిములలో ఏదో ఒకక్రొత్త చూపుతారు అని ప్రతీతి. కాని యిప్పటి మూడోబొమ్మ దేవతకు పురిటిలోనే నామకోపం కలిగింది. హన్సవారిది (వినాయక - మీనాక్షి) అనే ఒకఫిలిం దేవమంతటా అదిఅలసి, ఫేమస్ ఫిలిమ్సు సర్‌క్యూట్ వారి ఇంట్లో రామానుజంశెట్టి పెట్టెలలో నిద్రపోతున్నది. లక్షలు కర్చుపెట్టే బి. ఎన్. రెడ్డి, శేషుకు, రామనాథం, (నారాయణస్వామి) గార్లకు పేరుదొరకక అరువు తెచ్చుకోవాలనా? సలహా మంచిదని తోస్తే మార్చుకొంటారా?

★

ఫిలింఅంటే జ్ఞాపకం వచ్చింది. సమాధిలో వుండే శ్రీరామాఫిలింను మరలా క్రైస్తవమాత్రం ప్రకారం పునరుత్థానం పొంద బోతున్నదట. ఘంటసాల బలరామయ్య - రేబాల దశయ్య - టంగుటూరు లచ్చయ్య (రామిరెడ్డిగారిని నుకూటి బలరామిరెడ్డి ఒప్పించి వుంటారు) కొత్తహాలు సాహెబు (అడపాల కిష్టయ్యా?) కలిసి ఒకఫిలిం తీయబోతున్నారు. (పార్వతీపరిణయం) అని కిష్టాపేట = బృహన్నల కృష్ణయ్య ట్రంకు రోడ్డులో అంటుండేవాడని ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం అంటే కొందరు ఆక్టర్లు అప్లికేషను పెడుతుంటే చూచినావని ఒక మిత్రుడు మాప్రక్కనుంటాయనతో అన్నారు. పైరావణగండరగోళాల విషయమై మాఫీ చేయవలసినట్లు మినిట్సు బుక్‌లో వ్రాసుకొన్నారట.

★

ప్రభాతవారి వైతాళికుడు బాబురావుపటేలు ప్రభాతవారి 'పరుగు' అనే క్రొత్త బొమ్మను గూర్చి 20 పేజీలు వ్రాసినాడు. యీనెల ఫిలిం ఇండియాలో మిగత 50 పేజీలు పిరాజీసాహెబు ఆయన లాబరటరీనిగూర్చి వ్రాసి, హిందూ మహమ్మదీయ సఖ్యతను గూర్చివాడు. ప్రభాతవారి 'పరుగు' (పడోసీ) ఫిలింలో పక్కయింటి సాహెబు - పొరుగింటి హిందువు పీరస్నేహాన్ని వర్ణించడమే గొప్పఅని పటేలుబాకా. ఇక వారు మనవూరి సాహెబు రెడ్లు - బొమ్మను కనిపి ఫిలిం తీయడం వింటే 30 పేజీలు వ్రాయడానోవారికి. యీ సంగతి తెలిపితే బాగుంటుందనుకొంటా.

★

వి. ఆర్. కాలేజీ బహూకరణ దినంనాడు శ్రీ వెంకటగిరిరాజాగారు అక్కడ చదవిన పద్యాలవల్ల తమపూర్వీకులను జ్ఞాపకం తెచ్చుకొని శ్లాఘాలను తప్పకాళిస్పత్తికి తెత్తానన్నారు. కాలేజీవారు వెంకటగిరిలో ఒకరిని యీవనికిగా (అప్పుడప్పుడు జ్ఞాపకంచేయను) పెడితే బాగుంటుంది. సహాయంచేసే రాజాగారు బ్యాంకులోవుండిన 40,000 లకు అంత గలభా చేస్తారా? "యాచమనాయనిత్యాగము గోమలకేగాక కట్టుకోకల కగునా?" అన్నారు ఒక కవి వెనుకటికి.

అసలు పోతన కవిని హింసించిన సర్వజ్ఞుడు యీవెంకటగిరి వారికి సంబంధము లేదని చరిత్రకారులు (వారు వైజాంయులాక) ఇంకా సూక్ష్మ వెంకటగిరివారు (వెలమసులులు గామారి చేళ్లాతిరెడ్డి సంతతి) వారే రామనుకోవడం హాస్యాస్పదము.

నీక్రాల రంగాచారిని ఏడిపించి, శార్ఙ్గాంశతకం వ్రాయించారు కాబట్టి సాహిత్యం సిరిపోతుందను కొన్నారు కాబోలు!

★

ఇటువంటి ఆ రేవతి ఒకదానితో అమ్ముకొన్న పద్యాలలో 'పంచరత్నాలకు' బదులు 'మంచి రత్నాలు' అనిన్నీ - 'దుగ్ధాబ్ధివిభుడు' అనేదానికి 'దుర్గాబ్ధి నిధుడు' అని చదించట! అమంగళము ప్రతిహతమగుగాక!

—

బెజవాద లక్ష్మీకాంతమ్మగారు

(మాజీమంత్రి గోపాలురెడ్డిగారి సతీమణి)



ఈమెగారు నెల్లూరులో 4-3-41 తేది శేవకు వేలు స్త్రీ పురుషులముందు సత్యాగ్రహ మొనర్చగా డి. సూపరెంటు అరెస్టు చేసెను. డిప్టీ మేజిస్ట్రేటు విచారించి 3 మాసాలు విడికైదు రు 500 లు జుల్మానా విధించిరి. కట్టకపోతే మరిమూడు నెలలు ఏ. క్లాసు. 5 తేదీఉదయం బండిలో వేలూరుకు తీసుకపోయిరి.

ఈమె జననం 4-2-1921 (అంటే తండ్రి తిక్కవరపు రామిరెడ్డిగారు జైలుకు పొయ్యేనాటికి 1 సం॥ బిడ్డ) వివాహం 8-5-1938. శాంతినికేతనంలో యఫ్. ఏ. వరకు చదివినది.

జైలుకు వెళ్లిన మంత్రుల భార్యలలో ఈమెది ద్వితీయస్థానం.

సత్యాగ్రహ వార్తలు

దేశంలో మొత్తంమీాద 2 లక్షల రూపాయలకుపైగా జరిమానాలు విధింపబడినవి. ఇందులో ఆంధ్రదేశానికే ప్రథమ తాంబూలం. అరెస్టులమొత్తం 4749 ఇందులో జవహర్‌లాల్‌గారి రాష్ట్రానికి అగ్రస్థానం.

వివరములు.

రాష్ట్రము	అరెస్టులు	జరిమానా రూ.
అజ్మీర్	10	565
ఆంధ్ర	882	76,583
అస్సాం	176	3,145
బెంగాల్	33	3,625
బీహార్	242	4,340
బొంబాయి	47	ఇంకా తెలియదు.
ఢిల్లీ	33	2,050
గుజరాత్	236	6,150
కర్నాటక్	310	5,385
కేరళ	70	5,700
మహారాష్ట్ర	221	1,915
మహాకోసల	137	10,302
నాగపూర్	21	5,215
సరిహద్దురాష్ట్రం	2 విడుదలైరి	లేదు.
తమిళనాడు	424	23,030
సంయుక్త రాష్ట్రం	1495	38,000
ఉత్కళ	315	9,632
విదర్భ	123	8,176
	4,749	20,9,663

★

నెల్లూరుజిల్లా సత్యాగ్రహం

3 గ్గురు ఢిల్లీయాత్రికులకు శిక్ష

శ్రీ గెలటీగారిచే విడుదలచేయబడి ఢిల్లీయాత్రికులైన సత్యాగ్రహులు శ్రీ ఏనుగనర్సారెడ్డి, కనుపూరు రమణారెడ్డి, చాట్ల చెలమయ్య, పవని వెంకటకృష్ణయ్య, చిట్టంశెట్టి శేషయ్య- నెల్లూరులో సత్యాగ్రహంచేయగా అరెస్టుచేయబడి విడుదలైన యూనాదికంఘసభ్యుడు నగుటూరు నరసింహం, శివపూజ వెంకయ్యగార్లు- అల్లీపురంలో సత్యాగ్రహం చేయగా అరెస్టుచేసి విడుదలైన శ్రీ పొన్నలోలు కోటయ్యగార్లను 5-3-41 తేదీన నెల్లూరు డిప్టీకలెక్టరు కోనప్ రెడ్డిగారి కోర్టులో హాజర్ పెట్టబడిరి. (వీరు తోటపల్లిగూడూరులో ఫిబ్రవరి 20 తేది ఉదయం అరెస్టుచేయబడి రిమాండులో వుంచబడి మార్చి 1 తేదిన మాజిస్ట్రేట్ గారియెదుట హాజర్ పెట్టబడగా తిరిగీ 5 తేదీవరకు నెల్లూరు సబ్ జైలుకు రిమాండు చేయబడిరి) వీరిలో 6 గురు చార్జిషీటు పెట్టకయే వదలివేయబడిరి.

మిగతా ముగ్గురు శ్రీ ఏనుగనర్సారెడ్డి కనుపూరు రమణారెడ్డి చాట్ల వెంకటచలంగార్లపైన కేంద్రశిక్షణరూలు 38 (5) క్రింద చార్జీ చేయబడి కేసు విచారణ మధ్యాహ్నం 12½ గంటలకు ప్రారంభమైంది. కోర్టుఆవరణం ప్రేక్షకులతో నిండియుండినది.

విచారణ వివరాలు.

సత్యాగ్రహులపైన సర్‌వైలెన్సుగా చేసిన 84 నెంబరు నవాబ్‌పేటస్టేషన్ పోలీసు, తోటపల్లిగూడూరులో వీర్ని అరెస్టుచేసిన ఇందుకూరుపేట సబ్‌యిన్‌స్పెక్టరు చంద్రభూషణంగారు ప్రాసిక్యూషన్ తరఫున సాక్ష్యంచెప్పిరి. ముద్దాయిలు వెంకటాచలం, పేదూరు, పరిగొండ, పావిరెడ్డిపాలెం, తోటపల్లిగూడూరు గ్రామాలలో బ్రిటిష్‌వారి యుద్ధానికి ధన, జన సహాయం చేయవద్దని కేకలువేయడం సభలుజరిపి ఆసంగతులే 10 మందికి చెప్పడం ఆమాటలేవ్రాసి కాగితాలను గోడకు అంటించడం ఈపనులన్నీ చేశారని పోలీసు కానిస్టేబిలు చెప్పాడు. ఆ కాగితాలలోని ప్రాసిక్యూటింగ్ ఇన్‌స్పెక్టరుగారు బిగ్గరగా చదివి వినిపించారు. కొన్ని కాగితాలుచదివి కొన్నిటిని చదవకుండా ఇచ్చివేస్తుండగా ముద్దాయి శ్రీ నర్సారెడ్డిగారు అవికూడా చదవండి అన్న తర్వాత వాటినికూడా ఇన్‌స్పెక్టరుగారు చదివి మాజిస్ట్రేటుగారికి వినిపించారు. సాక్షులను ముద్దాయిలు క్రాస్ చేయలేదు. సత్యాగ్రహులవద్ద నుండి అరెస్టుసమయంలో తీసుకోబడిన పోస్టరు సత్యాగ్రహప్రతిజ్ఞ, సత్యాగ్రహ నియములుగల అచ్చుకరపత్రములు ఎగ్జిబిట్లుగా చూపబడినవి. మాజిస్ట్రేటుగారు తీర్పుచెప్పుచూ ఏనుగ నర్సారెడ్డిగారికి 3 మాసములు కఠినశిక్ష, 1000 రూపాయలు జుల్మానా కట్టకపోతే మరీ 3 మాసములు శిక్ష.—చాట్ల వెంకటచలంగార్కి 3 నెలలు కఠినశిక్ష, 25 రూపాయలు జుల్మానా, కట్టకపోతే మరి 4 వారములు శిక్ష.—కనుపూరు రమణారెడ్డిగార్కి 3 మాసములు కఠిన శిక్ష, 100 రూపాయలు జుల్మానా, కట్టకపోతే మరి 6 వారములు శిక్ష.—విధించిరి. నర్సారెడ్డిగారికి 'ఏ' క్లాస్ ఇవ్వబడినది. మిగత ఇద్దరికీ క్లాసు నిర్ణయించలేదు. నర్సారెడ్డిగార్ని ఆదినం సాయంత్రం 7½ గం॥ బండిలో నెల్లూరు జైలుకు తీసుకపోయినారు.

★

నెల్లూరు జిల్లాలో

స్వల్పశిక్షల సత్యాగ్రహులు.

శ్రీ జొన్నా సుబ్బయ్యకు కోర్టులేచేవరకు శిక్ష 250 రూపాయలు జుల్మానా. శ్రీ తిరువెంగళం నాయుడు- జుల్మానా 4 అణాలు, కోర్టు లేచేవరకు శిక్ష, జుల్మానా కోర్టువారే చెల్లించారు. శ్రీ కే.క్.చాటుసాహెబ్‌కు 2 అణాలు జుల్మానా, కోర్టులేచేవరకు శిక్ష. శ్రీ మెుల్లూరు వెంకటశేషయ్య- 4 అణాలు జరిమానా. కోర్టు లేచేవరకు శిక్ష. శ్రీ గాదిరాజు వెంకయ్య(కోవూరు) 2 అణాలు జుల్మానా, కోర్టులేచేవరకు శిక్ష. శ్రీ పేర్ల భద్రయ్య- (నెల్లూరు) న్యాయమున్న అక్షక్రింద 2 రూపాయలు జుల్మానా విధిస్తే కట్టలేదు కనుక 2 రోజులు జైలుశిక్ష అనుభవించారు.

★

తమాషాలు.

శ్రీ బెజవాడ వెంకటకృష్ణారెడ్డిగార్ని కావలినుంచి తిరుచినాపల్లికి, అక్కడనుంచి బళ్లారికి. అల్లూరు సత్యాగ్రహి పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డిగార్ని కావలినుండి తిరుచినాపల్లికి—మళ్లీ కావలికి—అక్కడనుంచి తిర్గీ బళ్లారి సెంట్రల్ జైలుకు పోలీసులు తీసుక పోయినారు. ఇది యుద్ధసమయంలో డబ్బుఖర్చు తప్పవచేసే పద్ధతి కాబోలు !!

★

గంగపట్నం సత్యాగ్రహులు.

గంగపట్నంలో సత్యాగ్రహంచేసి అరెస్టయిన శ్రీ చేవూరి చినపిచ్చి రెడ్డి కె. వెంకటచలం రెడ్డిగార్లపై కేసు మార్చి 10 వ తేదీన తాటిపర్తి కాంప్‌లో డిప్టీకలెక్టరుగారిచే విచారించబడునట.

★

పత్తేఖాన్‌పేటలో సత్యాగ్రహం.

'జమీన్‌రైతు' కార్యాలయంలో కంపోజటర్లయిన శ్రీ అరిగెలవీరరాఘవయ్య, గూడూరు శేషారెడ్డిగార్లు మార్చి 3వ తేదీన పత్తేఖాన్‌పేటలో వినాయకుని గుడివద్ద సత్యాగ్రహంచేసారు. పేటలోని మున్సిపల్ కౌన్సిలర్లున్నూ పౌరప్రముఖులు సత్యాగ్రహులకు పుష్పమాలలువేసిరి. చాలామంది జనంగుమిగూడినారు. వార్ని సంబోధించి శ్రీ ఇంటి కృష్ణారావు, ముత్తరాజు గోపాలరావు, గామానాయుడు గారలు కాంగ్రెస్ ఆశయములను గూర్చి మాట్లాడిన పిదప సత్యాగ్రహులు ముమ్మరు యుద్ధవ్యతిరేక నినాదములు చేయగా అరెస్టు చేయబడి మనుబోలు క్యాంపులోనున్న నెల్లూరు డిప్టీ కలెక్టరుగారియెదుట హాజర్ పెట్టబడి 8వ తేదీవరకు నెల్లూరు సబ్‌జైలుకు రిమాండు చేయబడిరి.

★

సూళూరుపేట సత్యాగ్రహం.

ఫిబ్రవరి 25 తేదిన చేనిగుంట, తడ, సూళూరుపేటలలో సత్యాగ్రహంచేయగా అరెస్టు చేయబడని శ్రీ నె. మునుస్వామిరెడ్డి, చ. రా. నాయుడు, పోలిశెట్టిగారలు, గ్రామాలవెంబడి ప్రచారంచేస్తూ వస్తున్నారు. వీరు నాయుడుపేటకు మార్చి 9 వ తేదీన చేరుకుంటారు. సత్యాగ్రహంరోజున శ్రీ మునుస్వామిరెడ్డిగారికి నారిధర్మ పత్ని పాదపూజచేసి పూలమాలవేసినది. పిమ్మట హరిజనవాడలో సన్మానముజరిగినది. ఇంటినుంచి సత్యాగ్రహస్థలంవరకూ రెడ్డిగార్ని జనం చాలామంది వెంబడించినారు. యుద్ధవ్యతిరేకమైన కేకలు వేయగా అరెస్టుచేయలేదు. అంతట ఢిల్లీయాత్రకు జైలుదేరినారు)

(కొరవ 11 పేజీలో)

★

కావలెను

"సూర్యప్రభ" అమ్మడానికి మంచి చురుకైన ఏజంట్లు కావలయును. డిపాజిట్లు కట్టగలవారే ఏజన్సీ దరఖాస్తులకు వ్రాయండి. తొలిసంచిక యీనెల 28-3-41 ఉగాది నాటికి వస్తుంది. ఇది మాసపత్రిక. సంచికవెల 2 అణాలు. సంవత్సర చందా రు. 1-8-0.

"సూర్యప్రభ" కు చక్కని రసవత్తరమైన వ్యాసాలు రమ్యమైన కథలు వెంటనే కవి కుమారులు పంపించ ప్రార్థన.

మేనేజర్ "సూర్యప్రభ"
53 గోవిందప్పనాయకన్ వీధి,
జి. టి. మద్రాసు.

నెల్లూరు డి॥ము॥ కోర్టులో

S. C. S. No 640 of 40

Betwen;—

శ్రీ వి. రంగయ్యగారు అఫిషియల్ రిసీవరు in I. P No. 35 of 34 Dc, Nellore వాది.

V S.

పెళ్లూరు కరణంవెంగయ్య ప్రతివాది.

ప్రతివాదికి ఇందువలన తెలియజేయడమేమనగా:

యీనెంబరు వాది ప్రతివాదిమీాద మరూ తాలూకు బాకీ రు 131-7-3 లు రాబట్టుకొనుటకు గాను దావాచేసియున్నాడు. గనుక పదరు విషయమై యీనెంబరు ప్రతివాదికి ఏమైన ఆక్షేపణలున్న రెడుల స్వయంగాగాని ప్లీడరుద్వారాగాని తే 27-3-41 ది పగలు 10 గంటలకు కోర్టుకు హాజరై కోర్టువారితో మనవిచేసుకోవలెను. లేనిరోడల ప్రతివాది ఏకపక్షముగ వినుక్రింద తీర్మానించబడునని ఖండితముగా తెలుసుకోవలయును.

నెల్లూరు 7-3-41 } టి. ఆర్. పరమశివం, వాదిప్లీడరు.

కాఫీ

ఎక్కువగా త్రాగండి.



ఒక కప్పు మంచి కాఫీ
బుద్ధిని స్వస్థపరచి, చురుకుదనమును కలిగించును.

నరసూస్ కమ్మదనము
అంతటను ఆదరింపబడుచున్నది.



నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ,
సేలం.
దక్షిణ ఇండియా అంతటను బ్రాంచీలు కలవు.
కామ్యమైనది కమ్మదనము.
TO.N.S

ఇండియా సమస్య

శాసనోల్లంఘనం బాగా దేశంలో విజృంభించిన వార్తలు లండనుకు తెలియకమునుపు - డిసెంబరు 14-వ తేదీన 'న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్' అనే పత్రిక వ్రాసిన సంపాదకీయ వ్యాసం. సంపాదకుల అభిప్రాయం ముక్తసరిగా యిది:—

మన జవాబ్దారీని తప్పించుకునే నిమిత్తం జిన్నాగారిని అడ్డంపెట్టి, విభజించి, పాలించేనీతిని అవలంబిస్తే, అచిరకాలంలోనే ఇండియాను పోగొట్టుకుంటాం. యుద్ధానంతరం మన విజయ పతాకకు కళంకం తెచ్చుకుంటాం..... తక్షణం పార్లమెంటులో ఇండియాకు స్వయం నిర్ణయహక్కు నిచ్చేతీర్మానం గావించవలె.

ప్రభుత్వంయొక్క 'సెన్సార్' గోడలుదాటి లండన్‌కు ఇండియానుంచి వచ్చేవార్తలు చాలా శోచనీయమైనట్టి పరిస్థితిని తెల్పుతున్నవి. లేని పోని కలవరము, ఆందోళన కల్గిస్తున్నవి.

ఆద్వీపకల్పం (ఇండియా) నైతికంగా మన పాలసీపట్ల నిరసన తెల్పుచున్నది. దానికి మన ప్రభుత్వం నిర్బంధ విధానంద్వారా సమాధానమిస్తున్నది. దేశరక్షణ చట్టంక్రింద పోలీసువారి అనుమానానికి గురియైన వారందరూ- కార్మిక సంఘ నిర్వాహకులు, దిక్కులేని ఆదేశపు నైతులకు సంస్థీభావం బోధించే నైతుసేవకులు, సుభాషబోసుగారి అనుచరులు, ఇంకా ఇతరములైన ఇటువంటి సంస్థలవారిని అందరినీ చాలా వేలమందిని అరెస్టుచేయడమైనది.

ఈఖైదీలలో ఎటువంటి వారున్నారో చూడండి:- పండిత జవహర్‌లాల్ నెహ్రూ, మద్రాసు మాజీప్రధాని శ్రీ సి. రాజగోపాలాచారి (ఈయన అతి నెమ్మదిగా, ముందు, వెనుక లాలోచించి నడచుకునే రాజకీయవేత్త) రాష్ట్రాలలో మంత్రులుగా నుండిన వారు...

యుద్ధవ్యతిరేక ఉపన్యాసాలిచ్చినవారిని జైళ్లలోవేయడం ప్రారంభిస్తే, ఓట్లిచ్చి కాంగ్రెసువారిని శాసనసభకు పంపిన ప్రజలంతా కూడా ఇప్పటి కాంగ్రెసు కార్యక్రమాన్నే ఆమోదించినట్లు తెలిసివస్తుంది. ఇంతెందుకు? ఢిల్లీ శాసనసభలో యుద్ధానికి కావలసిన ఖర్చు కోసం ప్రభుత్వంచేసిన ప్రతిపాదనలు ఓడిపోతే దాని మెజారిటీ కొద్దివోట్లేనంటారేమో! ఏతే అసలీ శాసనసభలో ఎంతమంది నామినేటెడ్, ప్రభుత్వసభ్యులున్నారో తెలుసుకుంటే అసంగతి అప్పుడు తెలుస్తుంది.

కాంగ్రెస్ సభ్యులు సరే, యుద్ధానికి డబ్బివ్వ బూడదని ఓటుచేశారు. గనుదించవలసిన పంగతి ఏమిటంటే, ముస్లింలీగుకూడా వాళ్ళతో చేతులు కల్పింది. వాళ్లల్లో వాళ్లకు బగస్వరం తీవ్రమైన అభిప్రాయ భేదాలున్నప్పటికీ — ఇండియాలో మన పరిపాలన, ఈయుద్ధంలో ఇండియా పాల్గొనడం—అవి తమ అంగీకారంవల్లకాదు అని స్పష్టంగాచెప్పడానికి, ఇద్దరూ ఒకటైనారు.

వాగ్దానభంగం

అసలు సంగతేమిటంటే, గవర్నమెంటువారు చెప్పే మాటలు హృదయపూర్వకమైనట్టి లైతే, ఇంతగొడవ జరిగేవుండదు. ఇప్పుడైనా సర్దుబాటు చేస్కో వచ్చునసే మా ఆశ, కోరిక. భారతదేశస్థులు నాజీ, ఫాసిస్టతత్వాలకు సంపూర్ణ వ్యతిరేకులన్నసంగతి లోకవిదితమేగదా! అటువంటి దేశాన్ని, ఆదేశంయొక్క- అంగీకారం లేకుండా ప్రాణంలేని మనస్వంత ఆస్తిలైనట్లుగా భావించి యుద్ధంలోకిదించి, చేంబర్లేనుగారి ప్రభుత్వం ఆ దేశస్థుల ఆత్మగౌరవానికి సవాలుచేసినట్లయింది. అప్పుడు మన యుద్ధాశయాలేమిటో తెల్పవలసిందనీ, సామ్రాజ్యంకోరకో లేక స్వాతంత్ర్యంకోరకో మనం యుద్ధంచేసేసంగతి- ఇండియాకు స్వయం నిర్ణయహక్కు-ను మనంయిచ్చేది, ఇవ్వకపోయ్యేది అనే సందర్భంవల్ల-గుణించుకోగలమని కాంగ్రెసు మనలను కోరింది. అప్పుడు వైస్రాయిగారు, ఆ తర్వాత అమెరికాగారు కొంచెం ఔదార్యవంతమైన ప్రకటనలుచేశారు. కాని కాంగ్రెసు, ముస్లింలీగు - ఇద్దరూ భిన్నభిన్న కారణాలవల్ల వాటిని త్రోసిపుచ్చినారు. మితవాద ప్రముఖులు, అతి సమర్థులైన ఇండియన్ లిబరల్ పక్షంవారికి గూడా అవి అసంతృప్తికరంగానే తోచినవి.

ఆప్రకటనలలోవుండే సంగతులను గుణించి మనం చర్చించేముందు, అసలు సంగతేమిటో విచారిస్తాం...కాంగ్రెసువారి అభిప్రాయం రెండు విధాల ఉంటున్నది. ఇండియా హక్కును మనం సంతృప్తిపఱచే దాకా, మనకు కాంగ్రెసు సహాయం జేయదు; అట్లనిచెప్పి. నాజీల విజయంకోసం కృషిజేయదు. కనక బహుశా శాసనోల్లంఘనం కాంగ్రెసువారు చేయకపోవచ్చు. మనం పన్నులు విధించవచ్చు, నాయకులను జైళ్లల్లో పెట్టవచ్చు, 11 లో 7 రాష్ట్రాలను పూర్తి నిరంకుశత్వంతో పాలింపవచ్చు. కాని ఇది చాలా క్లిష్టమైన పరిస్థితిని తీసుక వస్తుంది.

తొందరపడి మన సైనికదళాన్ని మనం తగ్గించుకున్నట్లవుతుంది. ఇక్కడనే మనకు కలిగే మొట్టమొదట ఇబ్బంది...సంతృప్తి పడిన ఇండియా మన వైపునవుంటే, శత్రువు నోడించటానికి అక్కడనుంచి బ్రిటిష్, భారతీయ సైనికదళాలు అనేకములను తీసుకరావచ్చు. ఈ దౌర్భాగ్యపు భారతదేశంలో కూలికి, జీతం డబ్బులకు అనేక మంది సైనికులు దొరుకుతారు; కాని దేశంలో వున్న ఆత్మగౌరవంగల జనాభాలోనుండి ఎవ్వరూ యుద్ధప్రయత్నంలో సాల్గొనడంలేదు. ఇంతే పరకూ ఇండియా తరపున మనహయాంలో జరిగిన యుద్ధాలలో దేనినిగూడా తమస్వంతే యుద్ధంగా భారతీయులు పరిగణించలేదు గనక, అట్లా పరిగణిస్తే ఎంత విలువగల సహాయం లభ్యమయ్యేది మనం సులువుగా చెప్పలేముకాని అమూహదవకాశాన్ని జారవిడిచి నట్లౌతుంది. కాంగ్రెసులాంటి సిక్కు-నాయకుడు- బ్రిటిష్ వారిచ్చేది సంతృప్తికరంగా వుంటే ఒక పదిలక్షల సిక్కు-సైనికులంటే ర్లను యుద్ధానికి పంపగలనని పల్కినాడు. అదికేవలం ఆతిశయోక్తే అవుగాక! అందులో చదోవంతు సైన్యం తయారయినా, అధ్భుతమైన పనిజరుగుతుంది. ప్రస్తుతం జైల్లోవున్న శ్రీ రాజగోపాలచారి ఇండియాకు జాతీయ ప్రభుత్వంఇస్తే ఫ్రాన్సుపతనం వల్ల బ్రిటనుకు కల్గినవస్టాన్ని ఇండియా పూడ్చి పెట్టుతుందని చెప్పినారు...

...కనుక ఒకగొప్ప మిత్రుని వద్దనుంచి వచ్చే సహాయాన్ని మనం పోగొట్టుకొన్నట్లౌతున్నది.

నాజీ ప్రచారానికి ఫలే అవకాశం!

...జర్మనుకేడియోలో చెప్పేసంగతులు బహు కొద్దిమంది ఇంగ్లీషువారు వింటున్నారు. మనం ఇండియాలోప్రవర్తించే విషయంపైన గందరగోళ మైనప్రచారం ఆకేడియోద్వారా జరుగుతున్నదని విన్నవాళ్లకు తెలుస్తుంది. అందులో ఆనేకసంగతులుఅత్యుక్తిసహితంగా వుంటవి; కాని మొత్తంమీద ఆసంగతుల్లోని ముఖ్యవిషయం నిజమైనదే అని చెప్పవలసియున్నది. ఇవన్నీకూడా, ఆకేడియో విశేషువంటి, ఆస్ట్రియా, జర్మనీ, ఫ్రాన్సు, మున్నగు దేశాలవారిమనస్సుల్లో నాటుకపోయినవి. యూరపుదేశాల విముక్తికోసం మనం పోరాడేటప్పుడు, ఇటువంటి సందర్భాలకు ఆస్కారం కల్గనీయవమ్మనాని ఒకగొప్ప ఆస్ట్రియావాసి చెప్పినట్లు, ఇండియాయొక్క- స్వాతంత్ర్యంకన్నా యూరపుఖండ విముక్తికి గత్యంతరమార్గంలేదు.

ప్రస్తుతం మన విధి పిడికిలిలో గల్గియున్న అమెరికాలో ముఖ్యపత్రికల్లోని సంపాదకీయాలు చూస్తుంటే మనం అమెరికాకు పంపించిన ప్రతినిధి ఇండియాసమస్యను గురించి, వాటికి సమాధానమివ్వబోయేలోగా ఇండియా కైల్లన్నీ నిండిపోయివుంటాయి.

ఈయుద్ధం కేవలం మనం బ్రతికి బయటపడడమేగాక, ప్రపంచ అరాజకంపోయి భద్రతే చేతూర్చగలందులకు మనం పోరాడుతున్నామని ధైర్యంగా చెప్పగలందులకు, ఇండియాసమస్యను జయప్రదంగా పరిష్కరిస్తే, వీలుంటుంది.

వైస్రాయి ప్రకటన హుళక్కి

ఆందువల్ల, ఇక చూదాం, వైస్రాయిగారి ప్రకటనలో ఏమున్నదో! యుద్ధానంతరం డొమినియన్ ప్రతిపత్తిని తన యిష్టంవచ్చిన రాజ్యాంగ ప్రకారం పొందవచ్చునని ఆప్రకటన చెప్పేది. ఆయితే, యుద్ధానంతరం పొందబోయే దానికు గుర్తుగ- ఇప్పుడేం చేయదలచుకున్నాం మనం అనేదేప్రశ్న. 20 సంవత్సరాలనుండి డొమినియన్ ప్రతిపత్తినిగూర్చి అస్పష్టంగా మాట్లాడుతూ మనము, పోట్లాడుతూ, జైళ్ల పాలవుతూ వాళ్ళూ ఇట్లా కాలంగడిచిపోయి, చివరకి ఆమాటలంటే అసహ్యించుకునేట్టు జరిగింది. మనగొప్ప మైత్రికల్గి శత్రువు పెదిరించి పోరాడేదానికి భవిష్యత్తు భారత రాజ్యాంగాన్ని సిద్ధంచేయడానికి జాతీయ ప్రభుత్వం కావాలని కాంగ్రెసు కోరింది దానికి మనం చెప్పిన సమాధాన ప్రకారం ఇది వెనుకటికంటే ఎక్కువగా భారతీయులకు ప్రభుత్వంలో అధికారం వస్తున్నప్పటికీ, వైస్రాయి కార్యవర్గాన్ని విస్తరణజేసి దాన్ని 'కేబినెట్' అని పిల్చారు...కాని అసలుపెత్తనం, వీటోచేసే అధికారం వైస్రాయిగారికి వున్నది. ఎన్నుకోబడిన ప్రతినిధుల సభకు ఆకార్యవర్గంవారి జవాబ్దారీ లేదు...

కనక యిందులో జవాబ్దారీగల స్వయం పరిపాలనకు ఒక మెట్టయినా ముందుకు పోయేది లేదని భారతీయులన్నారు. వారన్నది సిద్ధాంతరీత్యా నిజమే. అయితే భారతీయులు కార్యవర్గంలోకి వచ్చి, వారిసలహాలను సులభంగా త్రోసిపుచ్చటానికి వైస్రాయికి వీలుండదు- అధవా అట్లా ఎన్నో చెంటనే సభ్యులందరు రాజీనామాయిస్తే అయనపని చాలా క్లిష్టమౌతుందిఅని మనతరపునుండి వాదించవచ్చు, కాని ఆవాదన నచ్చడంలేదు. ఎందుకంటే 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాలు రాజీనామాయిస్తే బ్రిటిషుప్రభుత్వంవారి అంగీకారంమీద వైస్రాయే సర్వాధికారిగా రాజ్యం చేస్తున్నాడు.

మెజారిటీని పీడించడం

మనప్రకటనలోని రెండవభాగం యిది. భారతీయులే యుద్ధానంతరం తమ రాజ్యాంగాన్ని నిర్ణయించుకోవలెను. .....అయితే దాని లోకతగిలించేటప్పటికి దానిలోపంతా పోయింది. పెద్ద మైనారిటీలవారు భవిష్యత్తు భారత రాజ్యాంగాన్నిమార్చి తఖరారు పెడితే, వారికు బాధించము అని ముందుగాచెబితే, మెజారిటీ అభిప్రాయాన్ని కాదనిచెప్పడానికి ప్రతి మైనారిటీకి హక్కు-కల్గించినట్లవుతుంది. అవగా స్వపరిపాలనమార్గంలో అభివృద్ధికి అడ్డంగట్ట తొలగినట్లవుతుంది. ముస్లింలీగు, సంస్థానాధిపతులు, యూరోపియన్లు మన పిగ్మల్ చూచి చెలరేగినారు. ఈ విధంగా నూటికి 70 మంది కోటర్లసపోర్టుగల్గిన కాంగ్రెసుసంస్థ ఇదంతా చూచి మన ప్రకటన పనికిమాలినది అని ప్రకటించింది.

మైనారిటీకి ఎటువంటి బాధకూడా కల్గించకూడదనే సిద్ధాంతానికి పోయి, మెజారిటీని జంకు కొంకు లేక బాగా బాధించేస్థితికి వచ్చాము.

జిన్నాగారి పాత్ర.

ప్రస్తుతం ఇండియాలోని రాజకీయ ప్రతిష్టంభనకు కారణం ముస్లింజనాభా అంతటి పటిష్ట ప్రతినిధిగా ముస్లింలీగును క్రైస్తాయి గుర్తించడమే. ముస్లింలీగు మంచిబలంగలసంస్థ. దానినాయకుడు జిన్నా. గొప్ప ఉత్సాహవంతుడు. కాని మొన్న మొన్నటిదాకా ముస్లిములు అత్యధిక సంఖ్యాకులుగా వుండే పంజాబ్, సింధు, నార్తువాద్దు రాష్ట్రాల్లో ముస్లింలీగుకు అనుచరులే లేరని చెప్పవచ్చును. ముస్లిం శాసన సభ్యులలో వాల్లవంతుకన్నా ఇంకా తక్కువగానే వుండివారు. ముస్లింలీగు సభ్యులు. ఈమధ్య ఈసంస్థ సభ్యుల సంఖ్య చాలా హెచ్చిందని అంటారు, నిజమే వియుండవచ్చు. వైస్రాయిగారియొక్క ఘనమైన 'మహారాజ పోషకత్వం' క్రింద కాంగ్రెసుకు తర్వాత గొప్ప రాజకీయసంస్థ అయింది. మనం ముస్లిముల తరపున ఒక్కజిన్నా గారినే ప్రతినిధిగా ఎంచడం ప్రారంభించాము. ఇక ఈ జిన్నాగారికి దేశంలోని ఇతరపార్టీలకు గాని జిన్నాగారికి ఇతర ముస్లిం పార్టీలకుగాని నుతరామూ గిట్టదు. భారతదేశమంతా ఒక్కటే జాతియని జిన్నా అంగీకరించడు; హిందువులు, ముస్లిములు అనే రెండు జాతులున్నవంటారు. వాటిరెంటిని విడదీసి, ప్రత్యేక స్వతంత్రముస్లిం 'ఆల్బ్సర్'ను సృష్టించమంటాడు. (-ఆల్బ్సర్- అంటే ఐర్లండులో ప్రత్యేకంగా బ్రిటిష్ పార్లమెంటుక్రిందనున్న రాష్ట్రం. ఈప్రాంతంవారు ఆంగ్ల భూస్వాముల ఆధిపత్యంక్రింక దీనులరాగారి స్వతంత్ర ఐరిష్‌ఫ్రీస్టేట్ నుండి పోట్లాడి చీలివారు) ఈస్కీముకు ముఖ్య ముస్లింపాలిత మైన సరిహద్దురాష్ట్రంలో ముస్లిం ప్రజానీకం యొక్క- ఆంగీకారంవున్నట్లులేదు. ఈపేచీ పడకపోతే, ఇంకొకపేచీ వెతికారు జిన్నాగారు. డెమోక్రసీ (ప్రజారాజ్యం) లో తనకు వమ్ముకం లేదు; హిందువుల మెజారిటీవల్ల శాశ్వతంగా ముస్లిం మైనారిటీ ఆదుగున బడిపోయేటటువంటి రాజ్యాంగ ముస్లిములు సహించరట.

ఈప్రచారమైతే, లగాదా తెగవేతెగదు. మన దృష్టిలోనూకూడా యిది అర్థరహిత మైనదే. కాకపోతే యిన్నాళ్లనుంచీ సంఘమత విభాగంమీద అభి

కొరవ 8-వ పేజీలో—

రైతు లోకం

ఉయ్యూరు పంచదారమిల్లు

ఈమిల్లు విక్రయంలో పారీఅండ్ కంపెనీ వారికి పోతుందని వినగానే ఆంధ్రదేశమంతా దాన్ని గర్హించింది. నిజానికి ఏవిధంగాచూచినా విదేశీకంపెనీ చేతుల్లో మిల్లునుపెట్టి మిల్లు డైరెక్టర్లు పారిపోవలసిన ఆగత్యం ఏమి వచ్చిందో తెలియడం లేదు.

మిల్లుకు నష్టంవస్తున్నట్లు కన్పడదు. ఈసంవత్సరం మేనెల వరకు లెఖవేస్తే, 2 లక్షల రూ. కంటె ఎక్కువలాభం రావచ్చు. ఇక చెఱుకు పండించే రైతులదృష్టిని జాయింట్‌స్టాక్ కంపెనీలో ఎక్కువ లాభకరంగా వుండబోదు. పైగా రాష్ట్రీయ సహకార బ్యాంకువారు ఆర్థిక సౌకర్యముల నెన్నిటినోయిచ్చి ఈమిల్లును ప్రోత్సహించుచుండిరి.

బహుశా ఒక్క విషయమే డైరెక్టర్లను ఆందోళన పఱచి యుండవచ్చును. అది స్వంతపూచీ విషయం. బ్యాంకువారి ఋణములో కొంతభాగమునకుగల డైరెక్టర్ల స్వంతపూచీని రద్దుజేసిన యెడల, డైరెక్టర్లు తమ అభిప్రాయమును మార్చుకొందురేమో?

టి. రామలింగంచెట్టిగారి అభిప్రాయం.

ఉయ్యూరు చక్కెరఫ్యాక్టరీ బహుశా ప్రపంచమంతటిలోకీ సహకారపద్ధతులపై నడచుతున్న పెద్దపారిశ్రామికసంస్థ......దాన్ని ప్యారీ కంపెనీవారికి విక్రయించుటవలన చాల నష్టము కల్గును. చెరకుపండించు రైతుల శ్రేయముకొరకే ఇట్టి సంస్థలు ఏర్పడినవి. మాండియా (మైసూరు) లోని చక్కెరఫ్యాక్టరీవారు రైతులకు టన్నుకు 9 లేక 10 రూపాయలు ఇచ్చుచున్నారు. లాభాలలో సగం రైతులకు బోనస్‌గా పోతున్నది. మొత్తంమీద రైతులకు టన్నుకు 11 లేక 12 రూపాయలు వస్తున్నది. ఈఫ్యాక్టరీ ప్రభుత్వము వారి స్వాధీనమందేయున్నది... మన రాష్ట్రియందు చెరుకుపంట చాల జాస్తిగనున్నది జాయింట్‌స్టాక్ కంపెనీవల్ల రైతుకు లాభంలేదు. చెరుకు పండించడానికి టన్నుకు 6 లేక 7 రూపాయలుకూడా ఇవ్వడంలేదు. కనుక రైతుల శ్రేయము కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వ సహకార శాఖపైనున్నది. ప్రభుత్వం ఈ అవాంతరాన్ని తప్పించవలెనని కావలెనంటే కృషి చేయవచ్చు. ప్రస్తుతం ఫ్యాక్టరీపాలైటీ పరిపాలకవర్గాన్ని మార్చడానికి చట్టంలో ఎట్టిఆక్షేపణాలేదు. పలుకుబడిగల ప్రధాన డైరెక్టర్లు కొందరు విక్రయంజరుగాలంటే జనరల్ బాడీసభ్యులు అభ్యంతరాన్ని అడ్డుకోవచ్చు. వాండ్లకు సంగతులన్నీ తెలియవుగనుక బాధ్యతగల కోఆపరేటర్లు వారికి సహాయం చేయవలె.

★

పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికల ప్రచారం

ఫిబ్రవరి 28 తేదీన సా॥ 3 గంటలకు గుంటూరులో శ్రీ గో. లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన గుంటూరుజిల్లా రైతుప్రచారకులు సమావేశమై జిల్లాలోని 9 తాలూకాలలో రైతుసంఘ అభ్యర్థులకుగాను ప్రచారం సాగించడానికి తాలూకాకు ముగ్గురువంతున ప్రచారకులను ఏర్పాటు చేసినారు. ఎన్నికలు మార్చి 17 తేదీన జరుగును.

—కె. వి.

★

వేరుశెనగ పంట

ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే వేరుశెనగలో అత్యధికభాగం ఇండియాలో పండుతున్నది. ముఖ్యంగా మద్రాసు రాజధానిలోజాస్తి. ఇక్కడ పండే వేరుశెనగ మొత్తం 17 లక్షల టన్నులు, ఇందులోసగభాగం విదేశాలకు ఎగుమతి అవుతున్నది. యుద్ధంవల్ల ఎగుమతులిప్పుడు తగ్గిపోయి పూర్వం 30, 35 రూపాయలు ఉన్న పుట్టిధర 21 రూపాయలకు దిగింది.

ఇటీవలను ఇంగ్లండు ప్రభుత్వం ఓడ కంపెనీల వారిద్వారా ఇంగ్లండుకుచేరే టన్ను 1 కి 10 పౌన్లకు ధరతగ్గకుండా వుండేట్లు పూచీపడ్డారు. నేరుగా రైతులతో సంప్రతింపు లేనందువల్ల ఇంగ్లాండు ప్రభుత్వమిచ్చే 10 పౌన్లకున్నా అఖరున రైతుచేతికివచ్చేధరకున్నూ, మధ్య ధరఎంతో తేడావుండేది. ఇది బిల్లారీ కంపెనీలనుంచి ముజరాగా రిబేట్ తీసుకొని ఒకఫండుచేర్చి వేరుశెనగ రైతులకు అతివినియోగమయ్యేట్లు ఏర్పాటుకావలెనని సూచనను ఇంగ్లండు ప్రభుత్వం అంగీకరించిందట. ఈఫండు రైతులకు ఇవ్వడానికి ఒక ఉపాయం కనిపెట్టబడింది. ప్రతిమూడు ఎకరాలలో కనీసం 33 ఎకరాలైనా వేరుశెనగ పంట తగ్గించిన రైతులకు ఆఫండులోనుంచి నష్టపరిహారం ఏమాత్రమో అది రైతుచేతిలోకి రావడానికి ఎంత అవస్థపడవలసి వున్నదో వేరుశెనగ మానివేసిన భూమిలో మళ్ళీ ఏమి పండించవలెనో లేక బంజరుగా వుంచవలెనో తెలియక రైతు బాధపడుతున్నాడు.

★

కృష్ణాజిల్లా రైతుసంఘం

ఫిబ్రవరి 20 వ తేదీ గుడివాడలో శ్రీ. కామినేని వెంకటప్పయ్యగారి అధ్యక్షతన సమావేశమై కృష్ణజిల్లా రైతుసంఘం ఈక్రింది తీర్మానాలు చేసింది.

1. కృష్ణా ఈస్టరన్ డెల్టాఆయకట్టు నజరానాల విషయమై తక్షిణ ప్రభుత్వం నద్దకు శ్రీ. కా. వెంకటప్పయ్య, గో. వెంకటప్పయ్య, కా. వెంకటరత్నం గార్లను రాయబారంగా పంపడమైనది.

2 కృష్ణాజిల్లా ఈస్టర్న డెల్టా ఇరిగేషన్ అడ్వయిజర్ బోర్డులో రైతుసంఘం తరఫున శ్రీ కా. వెంకటరత్నంగార్ని నియమించమని 5-6-40 తేదీన జిల్లారైతుసంఘం కోరిన తీర్మానాన్ని లెక్కచేయనందులకు శ్రీ కలెక్టరుగారి చర్యపట్ల అసంతృప్తిని వెల్లడిస్తూ ఇప్పుడైనా వారిని బోర్డులో సభ్యులుగా నియమించవలసినదని జిల్లాలో చిరకాలంనుండీ బాధ్యతతోవ్యవహరిస్తున్న జిల్లారైతు సంఘానికి ప్రాతినిధ్యం లేకపోవడం అన్యాయమని ఈసంఘంవారు తీర్మానిస్తున్నారు.

3. వేరుశెనగపంట నిర్బంధేయు వలసినదని ప్రభుత్వం చెప్పినపద్ధతి ఉపయోగంలేదు. కనీసపు ధరను నిర్ణయించి అధనపు పనుకను ప్రభుత్వం కొని నూనెపరిశ్రమలను స్థాపించవలయును. లేదా నూనె పరిశ్రమదార్లకు పెట్టుబడులద్వారా యుద్ధానంతరంకూడా సంరక్షణ హామీలనిచ్చి వేరుశెనగ ధరలను నిలబెట్టవలెను.

4. కైకలూరు తాలూకాలో పరిస్థితులు దుర్భరంగావున్నవి. గనుక గతసంవత్సరమునకు వలెనే 4 అణాల అంచనాకైనా రిమిషన్ ఇప్పించవలెను, అని ప్రభుత్వంవార్ని కోరడమైనది.

★

విశాఖజిల్లా రైతుసభలు

మార్చి 11 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు చెక్కాలి, ఉన్నవ, నందిగాము మైనరు ఏర్పాట్ల రైతుసభ, మార్చి 8 వ తేదీన తర్లాం ఏర్పాటు రైతుసభ కాశీబుగ్గలోను, శ్రీ బి. వి. రమణమూర్తి అధ్యక్షతన జరిగెను. 14 తేదీ లుకలాంలో పర్వన్నపేటతాలూకా రైతుసభ శ్రీ సింధిరి రామస్వామిగారి అధ్యక్షతన 17వ తేదీ బొబ్బిలి, కరకవలసలతాకా రైతు సభ లక్ష్మీనర్సుపేటలో సర్దార్ మా. పద్మనాభంగారి అధ్యక్షతన జరిగెను. శిస్తు దస్తులు, జలాశ్రయములు, మంచినీటి వసతులు, రహదార్లు మున్నగువిషయాలలో రైతు లయిబ్బందులు తెల్పుటకుగాను ఈసభలు ఏర్పాటుచుబడి.

—జి॥ రై॥ సంఘ కార్యదర్శి.

✱

కొండ జాతులవారి ఆందోళన

ఇటీవల ముఠాదార్లు రైతులచేత వెట్టిచాకిరి, కొత్త నాగలీలు, చేయించడం ప్రారంభించారు. ఖద్దరుకట్టుకొని, నాలువడకుతూ కల్లుత్రాగడం మానేస్తే అట్లు చేసినవార్ల భూములు లాగివేస్తామని బెదిరిస్తున్నారు. జబర్దస్తీగా బాకీ పైసర్తు పోయినవర్యాతకూడా సరఖాదార్లయిన ముఠాదార్లు భూములను ఆక్రమించడం జనాభా లెఖల నేరుతో చందాలు బలవంతంగా యుద్ధఫండు ముఠాదార్లు వసూలు చేయడం— ఈసంగతులన్నీ ఫిబ్రవరి 20 తేదీన శ్రీ ర. మంత్రేశ్వరశర్మ గార్కి— తెలుపగా వారు 23 తేదీన సబ్‌కలెక్టరుగారితో ఈవిషయమై సంప్రదించినారు. మార్చి 19 తేదీన గరికబందకువచ్చి ప్రత్యేకవిచారణ చేస్తానని కలెక్టరుగారు సమాధానమిచ్చినారట.

కొండజాతి సేవకులు శ్రీ సూర్యనారాయణ, కామేశ్వరరావు, రామదాసు, నరసింహమూర్తి, వెంకటరమణ, ఒబ్బేటి రంగారావుగార్లు పర్వతీపురం సబ్‌జైలులో వున్నారు. స్థలం చాలక అక్కడవారికి ఇబ్బందిగా వున్నది.

★

పంచమ జమీన్ రైతు మహాసభ

తాళ్లూరులో ఫిబ్రవరి 24 వ తేదీ శ్రీ మందిం ఎల్లమందారెడ్డిగారి అధ్యక్షతన జమీన్ రైతు మహాసభ జరిగింది. సభను ఆచార్యరంగాచార్యులుగారు ప్రారంభించారు. గుంటూరుజిల్లా పాన్స్ పల్లెల వున్నవ బసవేశ్వరరావుగారు నిర్మాణ కార్యక్రమమునుగూర్చి ఉపన్యసించిరి. బ్రహ్మారెడ్డిగారి వందనములతో సభముగిసినది.

—ఈ. సుబ్బారెడ్డి

కేసరిగారి సుప్రసిద్ధ ఔషధములు

– గర్భ రక్షక –

గర్భస్రావము, అకాలప్రసవము, రక్తహీనము, శరీరమందు నీరుచేరుట, మలబద్ధకము మొదలగు జబ్బులకు దివ్యౌషధము. సుందరులగు బిడ్డలు సుఖ ప్రసవము కోరు స్త్రీలు దీనిని సేవించుట అవసరము.
3 ఔ. రు 2.

– ప్రమేహాంతకం –

స్త్రీలకు సర్వసాధారణమగు తెలుపును నివర్తించుటలో దీనికిదియే సాటి.
50 మాత్రలు రు 2.



– శ్రీఫలాదిపానకం –

గ్రహిణి, అతిసారము, కడుపునొప్పితో కూడిన జిగటవిరేచనములు వీటిని నమ్మకముగ కుదుర్చును. 3 ఔ. రు 1.

– వసంతమాలతీ తైలం

కండ్లు చల్లగనుండుటకు మంచి నిదుర పట్టుటకు యీ తైలమును వాడుట మంచిది. బుద్ధిని హెచ్చించి చదువునందు ఆసక్తి కల్గించును. 6 ఔ. రు 1.

కేసరి కుటీరం
రాయపేట - మద్రాసు
తెలుగుజిల్లాలకు ఏజంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు - మెయిన్ రోడ్డు బెజవాడ
సికింద్రాబాదు బ్రాంచి - 4083 స్టేషన్ రోడ్డు



సరియైన జోశ్యము.


పండిట్ యు. యస్. కె. స్వామి, ఆస్ట్రాలజర్ | ప్రొ॥ యల్. జి. యస్. మణి బి. ఏ. (ఆనర్సు) గణితుడు.

5 ప్రశ్నలకు 1 రు., సం॥ ప్రతినెలకు 2 రు. నకు 5 రు., జన్మజాతకం 10 రు., జన్మించిన స్థలం, తేదీ, కాలం లేదా వ్రాయుకాలం వ్రాయండి
బృహత్ జ్యోతిషనిలయం,
71 అగ్రహారం, పరుసవాకం, మద్రాసు.

కుష్ఠు బొల్లి : వగైరా
కుష్ఠు, బొల్లి, ఒడ్డువాపువ్యాలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా.

SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0



జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44
పూర్వపుధర రు. 8. ప్రస్తుతధర రు. 3-12-0. స్విడ్జర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్క నిముషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను ఆనేకవేలు యీవాచిని గడియారములు అమ్మియుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మియుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

Western Swiss Watch Co.,
Direct Importers POST BOX No. 63 MADRAS.

ఆవి - ఇవి

ప్రపంచంలో మైకేల్ సాంచో. వయస్సు 116 ఇటీవలనే చనిపోయాడట. రుమేనియాలో కోయ్లిక ప్రొకాన్ బిల్లావానుడట అతడు. చనిపోయేవరకూ హాయిగా పనీ, పాటు చెరవేస్కుకునేవాడట. ఎన్నడూ జబ్బుఆన్నమాట ఎరగడట. అని బుఖారెస్ట్ నగరంనుండి ఒకవార్త వచ్చింది. ఆశ్చర్యమేకదూ, కించిత్తు జబ్బు అయినా ఎరగకుండా 116 ఏండ్లు జీవించడమనేది!!

*

ఆఫ్రికాలో న్యూగయానాలో ఒకతెగవారు ఎక్కువ ఆకలికాకుండా వుండడానికి పొట్టలను పెరగనీయకుండా చేయడమే ముఖ్యమని చిన్నప్పటినుండీ మొలకొక బిగువైన దట్టీ చుట్టిపేస్తారట.

*

ఆస్ట్రేలియాలో ఒకతెమాపా యంత్రముంది. ఆయంత్ర సహాయంవల్ల ఒకమనిషికి జ్వరం తెప్పించవచ్చు. దానిని విద్యుత్ జ్వరయంత్రం అంటారు. ఈయంత్ర సహాయంవల్ల రోగికిజ్వరం తగిలి విపరీతమైన ఉష్ణం కలుగుతుంది. ఆవేడికి తాళలేక కొన్నివ్యాధులకు కారణమైన క్రిములు చెంటనే చస్తవి.

ఈయంత్రం ప్రయోగించడంవల్ల కేవలంజ్వరం మాత్రమే వస్తుంది. కాని అసలు జ్వరంలోవుండే దుర్గుణాలేమీ రోగికి సంభవించవు.

*

ఒకసారి క్రేగ్ నగరంలో ఒకతెమాపా జరిగింది. ఒకమాంస విక్రయదారుడు చంపి కాల్చిన పందిని ; తలక్రిందులుగా వ్రేలాడ గట్టాడు. బరువుకు ఆపందికి కట్టబడివుండిన కొయ్య ఊగింది. పందితోటాలున జారిక్రింద పడింది. దానినోరు పడేటప్పుడు తెరచుకొనే వుండింది. పడడంలో ప్రక్కనవున్న దుకాణాదారుచేయి దానినోరు తగిలింది. పండ్లు బిగించుకోని వాడిచేతిని కత్తిరించుకొని పోయినది. తన్ను చంపినందుకు అది పగతీర్చుకొనగోరి ఇలాచచ్చి సాధించిందా?

*

వలేద్వీపములో మనకునలె టెలిఫోను తీగెలు, స్తంభాలు వుండవు. రేడియో టెలిఫోనులుంటాయి.

కొంతకాలానికి పూర్వము అచ్చట ఈపద్ధతి లేదట. టెలిఫోన్ స్తంభాలను అచ్చట విపరీతంగా సంచరించే ఏనుగులు సదా పెకికేస్తూ వుండడంవల్ల వారికి ప్రాణంవిసిగి ఈపద్ధతి ఏర్పాటు చేసారట.

*

రసాయనికంగా, పారిశ్రామికంగా మహోద్యుక్తమైన పరిశోధనలుచేసే దేశం "రష్యా."

రష్యాలో ఆకలికాకుండా వుండేటందుకుగాను "హోలార్ మాత్రలు" అనేవి తయారు చేయబడి వున్నాయి. ఉదయం ఇంత ఎండుకొబ్బెరని 2 హోలాము మాత్రలు వేసుకొంటే పరి ఇంకరోజంతా ఆకలి వేయదట. నీరసము వుండదట. మూడుపూటలు బాగా షడ్రసోపేతంగా భోజనంచేస్తే ఎంత బలంవుంటుందో చిన్న ఎండుకొబ్బెర ముక్కతిని ఈమాత్రలు వేసుకొంటే అంతబలమూ వుంటుందట.

ఇది మనదేశంవారు తెప్పించుకోడం చాలా అవసరం. ఆదీ చాకగావస్తే సేగా!

*

సుమాత్రానుండి న్యూయార్క్‌కు తీసికొని వెళ్లిన "క్రూబీ" అనేమొక్క 18 నెలల కొక పూరం పుష్పిస్తుంది! ఈపుష్పంపాడవు 8½ అడుగులు. కాని పుష్పించిన రెండవరోజే వాడిపోతుంది. ప్రపంచంలో ఇంతటి పెద్దపుష్పం మరొకటిలేదు.

*

బోస్టన్ పట్టణంలో మాక్స్‌హిల్ అనేవాడు వున్నాడు. వాడు తిండితినడంలో మేటిఅట. అతడు 75 కోడిగుడ్లు తినేస్తాడట.

*

స్టాక్‌హోం టెలిఫోన్ కంపెనీవారు ఫోన్‌దారుల సౌకర్యముకొరకై ఒక యువతిని నియామకం చేశారు ఆఫీసులో. ఆమెను "టైం ఎంతయింది" అని అడుగుతూ ప్రతినెలా 10 లక్షల టెలిఫోన్ పిలుపులు వస్తాయట. 1939 లో 86 లక్షల 43 వేలాచిల్లర టెలిఫోన్‌పిలుపులకు ఓపికగా సమాధానం చెప్పిందట. 1940 లో 120 లక్షల పిలుపులకు జవాబిచ్చిందట.

*

సాన్‌ఫ్రాన్సిస్కో లో ఒక సరస్సు వుంది. అందులో యాపనులు యీతకొడ్తుంటారు ఆక్రీడలను చూస్తూ, వినోదాలను విలోకిస్తూ వుండడానికి ఒక ఇల్లు నిర్మించారట. సరస్సులో నేల మట్టం క్రింది భాగాన ఒక గది నిర్మించి దాని పైకప్పుఅంతా గాజుతో తయారుచేసారట. ఆగదిలోకివెళ్లి ఆ 'గాజు కప్పు' లో నుండా ఈతగాండ్రనుచూస్తూ ఆనందాబ్ధి లోలాడవచ్చట. సరస్సు రంగులు రంగులుగా నయనపర్వంగా కనుపడేందుకు రంగు రంగుల ఎలెక్ట్రిక్ బల్బులు అమర్చారు దాంలో దీన్నిఅంతా ఫోటో తీయడానికికూడా ప్రయత్నాలు జరుగుతున్నాయట.

*

ట్రస్మేనియా అనేచోట బవ్మాచారులపై ఒకరకమైన పన్ను వేయడం ప్రారంభించారట.

*

ఆడశిశువు కావాలంటే ఆడశిశువు, మగశిశువు కావాలంటే మగశిశువు స్త్రీలకుపుట్టేటట్లు చేయవచ్చట. ఈపద్ధతిని జర్మన్ శాస్త్రజ్ఞుడు ఆంటర్ షెల్టర్ కనిపెట్టాడు. ఒకరకమైన ఇంజక్షనువల్ల ఈమార్పులు కల్గుతాయట.

*

క్షయవ్యాధికి చవుకగా ఏదైన ఒకమందు కనిపెట్టడానికి మాంట్రీల్ ప్రభుత్వంవారి నేషనల్ రిసర్చ్ కౌన్సిలువారు ఒక ఉపసంఘాన్ని నియమించారట అమెరికాఖండంలో. వారు పరిశోధించి శోధించి "బాగ్ టీకాలు" అనేటీకాలు వేయించుకున్నవారికి 2, 3 సంవత్సరాలదాకా క్షయవ్యాధి రాదని తేల్చారట. ఈమందు ప్రపంచమంతటా ప్రవేశపెట్టడం అత్యవసరంకదూ!

మన రాజకీయ దృశ్యం

ఇందులో ఏమీఆశ్చర్యంలేదు!

చెన్నపట్నంలో ఫిబ్రవరి 24 లేదీన మాట్లాడుతూ ద్రవిడస్థాన వాదాన్ని సమర్థించాగు. ఆవును, పాకిస్తాన్ వాదాన్ని బలపరచినవాడికి ద్రవిడస్థానం ఒకలెక్కా? సమర్థించకమానుతాడేన్నయినా సమర్థించవచ్చు.

అబ్బే! ఇది కాంగ్రెసు అనుకరణకదూ!

ఢిల్లీలో జరిగిన ముస్లింలీగుసమావేశం నిర్మాణ కార్యక్రమతీర్మానం చేసింది. చేతిలో తయారైవ గుడ్డను కట్టడం, మద్యనిషేధం, కోర్టులకెక్కకుండా పంచాయితీ పరిష్కారాలు వగైరాలు ఆ కార్యక్రమంలోని అంశాలు. ఇవంతా కాంగ్రెస్ వాళ్ళవనే, వీరెందుకు దాన్ని గ్రుడ్డిగా అనుసరిస్తున్నారబ్బా! ఇదేవిధంగా, కాంగ్రెస్‌యొక్క నిర్మాణకార్యక్రమంలోని ముఖ్యాంశమైన హిందూ - ముస్లిం సామరస్యాన్ని అమలుపరిస్తే, పైవాటన్నిటికంటె ఎంతో ఎక్కువఫలితంవస్తుందే!

తాళంలేనిది, తలుపెట్లాతీస్తారయ్యా?

మార్చి 13 వ తారీకున బొంబాయిలో పెద్ద వాండ్లంతాగలసి రాజకీయ ప్రతిష్టంభన తొలగించే ఉపాయాన్ని సమాలోచన చేస్తారట. ఇందులో లిబరల్ పక్షంవారు, అంబేద్కర్, సావర్కార్ వగైరా పెద్దలున్నారు. ఇదివరకు శ్రీ చంద్రావర్కర్, అంబేద్కర్, సర్ జగదీశ్ ప్రసాద్ గార్ల సంభాషణ ఏతద్విషయమై జరిగివుండినదట. దాని రూపాంతరం ప్రస్తుతమనుకొన్న ఈ కాన్ఫరెన్సు. కాన్ఫరెన్సులౌతాయి పోతాయిగాని సమస్య పరిష్కారంగావడానికి, తలుపు తెరవడానికి తాళంచెవి మరొకచోకవుండే, అది లేకుండా వీళ్ళందరు ఎంత ఆలోచిస్తేమాత్రం ఏం ప్రయోజనం?

మాటలు తియ్యటివేగాని సారంలేదు!

అమెరీగారి ఉపన్యాసం ఢిల్లీ శాసనసభ్యులకు చాలా అసంతృప్తికరంగా వుండినది. సర్దారు శాంతినింగుగారి అభిప్రాయంలో అమెరీ మాటలు తియ్యటివేగాని, సారంలేనివి. ఒకవంక ముస్లిం విభేదవాదులకు ప్రోత్సాహమిస్తు ఇండియన్లు తమలోతాము ఏకీభవించరంటూ జే ఈయనే? అని అనేగారు రిమార్కు చేశారు.

అమెరీపోతే ఏం లాభం? అసలు పద్ధతే పోవాలె!

అమెరీ ఉపన్యాసానికి ఆగ్రహంచెంది 'అమెరీ పోవాలె' అని హిందూమహాసభకి వ్యాఖ్యచేసింది. అమెరీపోతే, ఇంకొకరొస్తారు, అయినపోతే మొకరు, కనక అసలుపద్ధతే (పరాయి పరిపాలన) పోవాలె- అని డాక్టర్ పట్టాభిగారంటున్నారు.

రాయిపార్టీ మాకువద్దు

హిందూమహాసభవారికి, యం. యల్. రాయి పార్టీవారికి పొత్తుకుదురదనీ, హిందూసభవారి వ్యధి రాయిపార్టీలో చేరకూడదనీ కార్యదర్శి డాక్టర్ వరదరాజులుగారాయుడుగారు ప్రకటిస్తున్నారు

మన లలో పరిశ్రేములకీది సమయంగాదటె

ఈదేశంలో రైల్వేవర్క్‌షాపుల్లో రైల్వే ఇంజన్లు ఎందుకు తయారుచేయించగూడదుఅంటే యుద్ధసామగ్రిపై ఇప్పుడు ముఖ్యంగనక, కానీ అవసరమైతే కొన్ని రైల్వేఇంజన్లు తీసివేయించవలసి వుంటుందనీ, సాధారణ పరిస్థితిలోవృద్ధి యుద్ధానంతరంవరకు ఆగియుండవచ్చునని ఢిల్లీ శాసనసభలో ప్రభుత్వసభ్యుడు జవాబుచెప్పివారు.

ఇండియాకు రాజకీయ స్వాతంత్ర్యం అత్యావశ్యకం

తత్వవేత్త సర్. యస్. రాధాకృష్ణగారు లాహోరులో గంభీరోపన్యాసంగావిస్తు, ఇండియా అభివృద్ధికి రాజకీయస్వాతంత్ర్యం అత్యావశ్యకమైనదని, బ్రిటను వెంటనే దాన్ని గుర్తించవలసిందని హెచ్చరికచేసివారు.

ఇండియా బడ్జెట్

మన బడ్జెట్‌లో 20 కోట్ల రూపాయలలోటు వచ్చింది. యుద్ధవ్యయానికి సంవత్సరానికి 24 కోట్లు, వచ్చే సంవత్సరాదికి 35 కోట్లు ఖర్చవుతుంది. ఈమధ్య స్టెర్లింగు బుణాలను మార్చివందువల్ల భారతదేశానికి విదేశాలలోవుండే అప్పు 120 కోట్లు తగ్గిపోయింది.

బడ్జెటులోని లోటును పూర్తిచేయడానికి అధికాదాయపు పన్నును నూటికి 50 నుంచి 66 వంతులకు పెంచారు. దీనివల్ల 2½ కోట్ల ఆదాయం జాస్తిఔతుంది. ఇంకంటాక్సు, సూపర్ టాక్సులమీద నూటికి 25 నుంచి 33 వంతులవరకు పన్ను పెరిగింది. ఇందువల్ల 180 లక్షలు అధికంగా ఆదాయంవస్తుంది. సిల్కు, గుడ్డలు, కారంమీద పౌండుకు 3 ఆణాలనుంచి 5 ఆణాలకు పన్ను పెంచారు. ఇందువల్ల 88 లక్షలు ఎక్కువగా ఆదాయంవస్తుంది. టీ, మోటారుటైర్లు ట్యూబులమీద, నూలనంగా నూటికి 10 రూ. లు విధింపబడిన పన్నుస్థానంగా అధికంగా 35 లక్షల ఆదాయం వస్తుంది. నిప్పెట్టెలమీద నుంకం రేటు రెండింతలైంది. ఇందువల్ల 150 లక్షల ఆదాయం వస్తుంది. నిప్పెట్టెలమీద నుంకం రేటు రెండింతలైంది. ఇందువల్ల 150 లక్షల ఆదాయం వస్తుంది.

మదాసు పోర్టుట్రస్టులో ఆంధ్రుల ప్రాతినిధ్యం లేదా?

మదాసు నౌకాశ్రయంలోని వాణిజ్యపై పెత్తనం కేసే పోర్టుట్రస్టులో విరోధియవ్వకు, ఇండియన్లకు, సమాన ప్రాతినిధ్యం యిచ్చేటందుకు ఒక చట్టం తయారౌతున్నది. ఇన్నాళ్లనుంచీ జరుగుతూ వచ్చిన అన్యాయం పోతున్నందుకు సంతోషమే గాని—ఇప్పుడుకూడా పూర్తిన్యాయం జరగకుండా పోతున్నందుకు విచారకరంగావున్నది. కాని ఇండియన్లకు ఎక్కువ, విరోధియన్లకు తక్కువ న్యాయంగా ప్రాతినిధ్యంవుండాలె—వ్యాపార అంచనా వేసిచూస్తే, అదికాక దఖీణ దేశవాణిజ్య సంఘానికి ప్రాతినిధ్యంయిచ్చి, ఆంధ్రవాణిజ్య సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం చాలాఅన్యాయం. దీన్ని త్వరలోనే ప్రభుత్వం సవరించుకొని, న్యాయం చేయగలగని ఆశిస్తున్నాము.

సింధుమాత్రివర్గం తగ్గింది

సింధురాష్ట్ర ప్రభుత్వ ప్రధానమంత్రియను మీర్ బుందే ఆరోగ్యకారణాలపై తేలిదివ విద్యాసాహిత్య తీర్మానంమీద వర్చి మార్చి 7 తేదీ జరుగుతుంది.

పెండ్లి కట్నాలు

విడవలూరు కట్నం రు 15 లు.

విడవలూరు వాస్తవ్యులు రేబాల రమణారెడ్డి గారి పుత్రుడు బలరామిరెడ్డి గారికి కావలి తాలూకా జమ్మలపాళెం కేతిరెడ్డి నారపరెడ్డి గారి పుత్రిక శ్రీకాసల్యమ్మ నిచ్చి 28-2-41 తేది వధువు పుట్టింట జరిపిన వివాహ సందర్భమున జమీన్ రైతు కు పెండ్లి కుమారుని పక్షమున యిచ్చిన పెండ్లి కట్నము రు 15 లు.

❊

మాదరాజుగూడూరు రు 16 లు.

ఆత్తిపరపు సుబ్బారెడ్డిగారి పుత్రిక సరోజనమ్మ గారిని కడప జిల్లా మంటపంపల్లె పుట్టం రెడ్డి చలమారెడ్డిగారి పుత్రుడు సుందర రామి రెడ్డి బాసెట్లా గారికిచ్చి 5-3-41 తేది నెల్లూరులో జరిపినదివివాహ సందర్భమున పెండ్లి కుమార్తె పక్షమున జమీన్ రైతు కిచ్చిన కట్నం రు 16 లు.

❊

కోవూరు కట్నం రు 16 లు.

నన్నపురెడ్డి సుబ్బరామి గారి పుత్రిక శ్రీ అన్నపూర్ణమ్మ గారిని మంటపంపల్లె పుట్టం రెడ్డి రామిరెడ్డి గారి పుత్రుడు రమణా రెడ్డి బి. ఎ. గారికిచ్చి 5-3-41 తేది నెల్లూరులో జరిపిన వివాహ సందర్భమున జమీన్ రైతుకు పెండ్లి కుమార్తె పక్షమున యిచ్చిన కట్నం రు 16 లు.

పైకట్నములను వందనములతో స్వీకరించితిమి. వధూ వరులకు ఆయురారోగ్య ఐశ్వర్యాభి వృద్ధి గలుగునట్లు భగవంతుడు ఆశీర్వదించు గాక.

—పత్రికాధికారి.

జమీన్ రైతు

7-3-1941

'సి' క్లాసు

'సి' క్లాసు, రాజకీయఖైదీలకు యివ్వ కూడదని దేశమంతా ఘోషిస్తే, ఆ క్లాసును రద్దుపరచే అధికారం ఇండియా గవర్నమెంటుకు వున్నదేగాని, మాకులేదు అని మద్రాసుప్రభుత్వం వారు ప్రకటించారు. మంచిదే. ఐతే ఇండియాప్రభుత్వంవారికి పీరెందుకు సిఫారస్ చేయకూడదు? అని రాజ ఖైదీవారుల ప్రశ్న.

అసలు ఈ ఏ, బి, సి తరగతి విభజన జతీన్‌దాసు మృత్యువు ఫలితంగా వచ్చినది. అప్పుడు ఢిల్లీ శాసనసభలో మాలవ్యాగారికి ప్రభుత్వ సభ్యుడు చెప్పడంలో రాజకీయఖైదీలకు ఎ, బి తరగతుల్లో ఏదోఒకటి యివ్వబడు తుందని అన్నమాట దేశమంతా తెలిసినవిషయమే. ఐనప్పటికీ ఈనాడు 'సి' క్లాసు తీసివేయమంటే, స్థానిక అధికార్లు కేంద్రప్రభుత్వంమీద భారాన్ని నెట్టివేస్తే ప్రయోజనంలేదు.

'సి' క్లాసు పద్ధతి మార్చే అధికారం లేదనేదానికంటే అందరికీ 'ఏ' లేక 'బి' క్లాసు ఇవ్వవచ్చునుగదా! దానికే ప్రభుత్వ శాసనము అడ్డురాదే! వంకరటింకర సమాధానాలు చెప్పి, తప్పించుకోవడం ప్రభుత్వాధికార్లకు ఎంతమాత్రం న్యాయంకాదు.

——

ఎన్ని జెప్పినా ఒకటే!

ఇండియా సమస్యను పరిష్కరించేటందుకై, స్థలాంతరంలో ప్రచురించి వున్న 'న్యూస్టేట్స్‌మన్ అండ్ నేషన్' హితవు, 'మాంచెస్టర్ గార్డియన్' ఇటీవల వ్రాసిన సంపాదకీయం, బ్రిటీష్ కార్మిక పక్షోద్యమ్యులైన గిబ్బనుగారి హెచ్చరిక- ఇవన్నీ బూడిదిలో పోసిన పన్నీరులో సమానమే ఐపోయినవి. ఇండియాఅంతా ఒకటేనంటే ఊహూ అంటాడు జిన్నాగారు. ఇండియాసమస్యను పరిష్కరించమంటే, అది నా వల్ల ఏమౌతుంది? అంటాడు అమెరీ గారు. ఆయనవల్ల ఐంది ఇదొక్కటే పదం పాడుతూవుండడమే గాభోలు! అవును. భర్తృహరి వూరికే జెప్పినాడా పద్యం!

"తివిరి యిసుమున తైలంబు తీయవచ్చు
దవిలి మృగతృష్ణలో నీరు త్రావవచ్చు
తిరిగి కుందేటికొమ్ము సాధింపవచ్చు
చేరి 'అమర్యా' మనసు రంజింపరాదు,"

——

పితృ వియోగము

——

విశ్వవిఖ్యాతి సంపాదించిన నన భారతీదేవిగారిని కన్నతండ్రి వెలగా సుబ్బయ్యగారు అస్తమించినారన్న వార్త రైతులోకానికంతా పిడుగువంటిది. ఇంతవరకు దేవిగారికి ఎన్ని శారీరక మానసిక బాధలు గల్గినా అవృద్ధ మాతృ, పితృ, దేవతా వృక్షముల చల్లని శీతల చ్ఛాయలక్రింద మరుగు పడిపోవు చుండినవి. దానికి అంత రాయము గలుగుట దుర దృష్టము. దుఃఖ నిమగ్నయగు దేవిగారి గారికిని వారి కుటుంబానికిని, రంగా గారికిని, మా సానుభూతి తెలుపుచున్నాము.

అరిగెల వీరరాఘవయ్య.
గూడూరు శేషారెడ్డి.

———

జమీన్ రైతు కంపోజిటర్లయిన వీరిద్దరిని యీదినం (7-3-41) మనుబోలుమకాంలో డిప్టి కలెక్టరువద్ద హాజరు పెట్టిరి. ఈ దినం చార్జిషీటు పెడతారో లేదో ఇంకా తెలియదు.

★

శ్రీ నెల్లూరు రంగనాయకుల స్వామివారి గరుడోత్సవం మార్చి 13 వ తేది జరుగును.

——



యుగోస్లేవియాకు బల్గేరియా గతి ఇంకా పట్టలేదు. ఇప్పటికదే శుభ వార్త. బల్గేరియాలోని జర్మను సేనలు గ్రీసు సరిహద్దుకు 15 మైళ్ల దూరంలోఉన్నవి. మిగతా ముఖ్య విషయములివి.

ఇప్పటి ప్రపంచ యుద్ధ పరిస్థితిలో టర్కీ వద్ద కీ - Key - తాళంచెవి వున్నది. బ్రిటిష్ విదేశ మంత్రి ఈడెన్, రష్యాలోని బ్రిటిష్ రాయభారి క్రిప్సు, తూర్పు రంగంలో బ్రిటిష్ సేనాని డిల్ గార్లు ముగ్గురు కలిసి టర్కీ అధికార్లతో సంప్రతించినారు. టర్కీ- యుద్ధములోదిగి బ్రిటిష్‌వారి పక్షంగా పోరాడు తుందా? అనేదే యిప్పటి ప్రశ్న. బల్గేరియా ఇప్పుడు కేవలమాత్రము తటస్థ రాజ్యం కాదని టర్కీ అంటున్నది. సోవియట్ రష్యాకూడా బల్గేరియాలో జర్మన్ల సైనిక ప్రవేశం, యుద్ధాన్ని విస్తరింప జేయుడమేనని అభిప్రాయపడి బల్గేరియాను మెల్లగా మందలించిందని కూడవిన్నాం. ఇంతలో హిట్లర్ వద్ద నుంచి వాన్ పెపను ద్వారా ప్రత్యేక సందేశం టర్కీకి వచ్చిందని తెలిసింది. ఏముంటుందీ సందేశంలో? మనకు తెలియదా? యుద్ధంలో టర్కీని దిగ వద్దని, బ్రిటన్ మాటలు వినవద్దని వుండి.

బల్గేరియాలో

బల్గేరియానుండి, ఇస్తాంబుల్‌కు (టర్కీ) వెళ్లే రైలుబండ్లు ఆపివేయబడినవి. దక్షిణంగా వున్న మూడు ప్రధానమార్గాలు మైళ్లపొడుగునా యంత్రదళాలతో క్రిక్కిరిసి యున్నవట.

రుమేనియా

మార్షల్ గోరింగ్ రుమేనియా నియంత ఆంటనెస్కూతో వియన్నాలో సంప్రతించినాడు.

పెసిఫిక్ రంగంలో

జపాను - రష్యా సంధిసంగతి పూర్తి వివరము లేమీ రూఢిగా ఇంకా తెలియలేదు. అనధ్య వచ్చినవార్తల ప్రకారం సఖలీన్ జిల్లాను రష్యాకిచ్చివేసి, చాపల వ్యాపారంలోకూడా రష్యాకే లాభం వుండేట్లుగాచేసి, జపాన్‌వారు రష్యా వారితో సంధి చేసుకోదలచి యున్నారని తెలిసింది. అసలు జపానుకు - రష్యాకు మొదటనుమూడు తగాదాలు లుండినవి. - సఖలీన్ జిల్లా, చేపలు, సైబీరియన్ రైల్వే. తన్నులాడి, కొట్లాడి, ఆఖ రుయుత్యంతేసి, రైల్వేను జపాను పొందగలిగింది. చేపలు, సఖలీన్ జిల్లా తగాదా మిగిలి వుండినవి. సఖలీన్‌లో ఖనిజములున్నవి. అదిగాక మిలిటరీ విషయికంగా సరిహద్దులో ముఖ్యమైన ప్రదేశంగా జపానుదాన్ని పరిగణించింది. ఇప్పుడా రెంటినీ, రష్యాకనుకూలంగానే పరిష్కారం చేస్తామంటున్నది జపాన్.

జపాన్ మిలిటరీ సన్నాహాలు దక్షిణ పసిఫిక్‌లో జరుగుతూనే వున్నవి. జపానుమాత్రం- ఎవరిమీద దండెత్తె అభిప్రాయం-లేదంటున్నది.

మాల్టా

దీనిపైన ఫిబ్రవరి 27 తేదీ 4 మార్చి శత్రు విమానదాడి జరిగింది. సామాన్యపౌరుల ఆస్తి చాలా నష్టమయిందట. గత 19 తేదీన గొప్ప శత్రువిమానదాడి జరిగివుండింది. 80 విమానాలు వచ్చినవి. బ్రిటిషు విమానాశ్రయం చాలా నష్టపడిందట. శత్రు విమానాలు పడగొట్టబడినవి. మార్చి 1 తేదీన నాలుగోట్ల బాంబులుపడినవి. ఆస్తి నష్టంలేదు. ఇద్దరు గాయపడ్డారు.

సూయజ్ కెనాల్

ఈప్రాంతంపైన మార్చి 3 తేదీన శత్రుబాంబులు పడినవి.

అమెరికా

అనువుకరవులు బిల్లుకు ప్రతిపక్షులైనవారు చర్చలు చేస్తూ కాలహరణం చేస్తామని చేసినప్రస్తావనకు విరుగుడుగా, ఒక గంటకన్నా ఎక్కువగా ఒకసభ్యుడు మాట్లాడడానికి వీలులేదని రూజ్‌వెల్టు నిర్ణయం చేయించబోతాడు బిల్లు ప్యాస్‌కాగానే నావలను పంపించడానికై, మిలిటరీ అధికార్లతో ప్రెసిడెంటు చర్చిస్తున్నాడు.

ఐర్లండు

అమెరికానుండి ఆయుధాలసప్లయి ఖరీదు విషయంలో వివరాలు తెల్సుకొని సప్లయి ఏర్పాటు చేసుకోడానికి విదేశమంత్రి అమెరికాకు వెళ్లి నాడు.

ఇంగ్లండు

ఈస్టాంగ్లియా, కార్డిఫ్ ప్రాంతాలలో బాంబులుపడ్డవి. బడికిపోయే పిల్లలకు తగిలి కొందరు చనిపోయారు, అనేకులు గాయపడ్డారు.

త్వరలో ఈ దీవిమీదకు గొప్ప శత్రుదండయాత్ర రావచ్చుననీ, ప్రజలంతా ధైర్యంగా దాన్ని దుర్కోవలెనని అమెరీ అన్నాడు. రాయల్ వైమానికులు శత్రు కేంద్రాల మీదదాడిసాగిస్తూనే వున్నారు.

ఆఫ్రికా

ఎరిత్రియాకు ముఖ్యమైన మిలిటరీ ప్రదేశం బ్రిటిషు సేనలు చేతుల్లోపడింది. సోమాలీలాండులో మొగాడిషు వద్దనుంచి 80 మైళ్లముందుకు బ్రిటిష్ సేనలు చెళ్ళినవి. కేరన్ చుట్టూ సేనలు క్రమ్ముకున్నవి.

ఆల్బేనియా

ఈ యుద్ధరంగంలోకూడా విజయం బ్రిటిష్ సేనలకే దక్కుతున్నది.

—·—

బ్యాంకి సెక్రటరి

కె. కృష్ణరావుకు ఉద్వాసన.

నెల్లూరు కో. బ్యాంకి సెక్రటరి కె. కృష్ణ కృష్ణరావుగారిని సెక్రటరీపదవినుండి తొలగించమనీ, లేకుంటే బ్యాంకి సూపర్‌సీడ్ చేస్తామనీ ఉత్తర్వు వచ్చిందట.

★

నెల్లూరుసత్యాగ్రహి విడుదల.

అంతోనిగారు బళ్ళారినుండి 4 తేది విడుదలై వచ్చిరి. ఇస్కా- రామయ్య, తన్నీరు రవణయ్య, పేనాటి వెంకటరెడ్డి, కైపు సిరారెడ్డి, మిట్టపల్లి రాధాకృష్ణ గుప్త, రావు వెంకటసుబ్బయ్య, చీర్ల గురునాధం, ధంగ్రాయ నాయుడు వీరలింగం, అలవల నరసింహం, చీకటి కోటయ్య వారలు బాగున్నారట,

——

గూడూరు రైతుసభలో కొట్లాట.

సభాధ్యక్షులు: రా॥సా॥ పొణకా గోవిందరెడ్డిగారు
ప్రారంభకులు: సబ్ కలెక్టరు గెల్లిటీగారు

రైతుసెక్రటరి, యూనియన్ ప్రెసిడెంటు అయిన యర్రంరెడ్డి లక్ష్మీ నారాయణరెడ్డిగారు రంగాచారిని కొట్టుట, బూట్సుకాలితో తన్నుట.

గూడూరులో రైతుసభ 5-8-41 సాయంత్రం సినిమాహాలులో జరిగింది. అధ్యక్షులు రా॥ సా॥ పొణకా గోవిందరెడ్డి గారు. సభాప్రారంభోత్సవం సబ్ కలెక్టరు ఆర్. గలిటీగారిచే జరుపబడెను.

సభకు రెండుమూడువందలమంది ప్రజలు వచ్చారు. ఆహ్వానసంఘాధ్యక్షోపన్యాసం అయిన తర్వాత గెలిటీగారు నిలుచుకొని ప్రారంభోపన్యాసం ఇంగ్లీషులో గావించగా తహశీల్ దారు కూర్పొని తెలుగుతర్జుమా చేసిరి. గెలిటీగారి ఉపన్యాసంలో ఈసభకు అధికార్లప్రాబల్యం ఉన్నదని కొందరు రాసట్టు తెలుస్తున్నదనియు, ఒక పత్రికాధిపతిగూడా అధికారులజోక్యం ఉండకూడదని వ్రాశాడనీ, అధికారులు, రైతులు అన్యోన్యంగా ఉంటే ఎంతో ఉపయుక్తంగా ఉంటుందనీ, అమెరికా మున్నగుచోట్ల రైతుసంఘాలు అధికార్లసహకారంతో ఎన్నోకార్యాలు నిర్గించుకుంటారని చెప్పుతూ రైతులు, పల్లెటూళ్లు, వారుచేయవలసినకృషి, మున్నగు విషయాలగూర్చి ముచ్చటించిరి. అధ్యక్షులు గోవిందురెడ్డిగారు ముద్రించిన అడ్రసును తప్పుడుకుంటూ చదివారు. సెక్రటరీ రిపోర్టును చదువుతాడని అధ్యక్షులు శలవిచ్చారు. కాని సెక్రటరి లక్ష్మీనారాయణ రెడ్డిగారు రిపోర్టుఏమీలేదని గెలిటీగారి భావాలని మరోవ్యాసంచదివి వినిగించారు. పెనుపోలు వెంకట్రామరెడ్డిగారు గతసంవత్సరంలో జరిగిన కృషినిచెప్పారు. అధ్యక్షుడు గూడూరుతా॥ వారు మాత్రంమాట్లాడమని కోరారు. ఎవ్వరు రాలేదు.

తర్వాత రామానాయుడు మాట్లాడుతాడంటే మొదట యిష్టపడక, తర్వాత రాజకీయాలు మాట్లాడకూడదని హద్దులు నిర్ణయించినాడు. అధ్యక్షులవారి అడ్రసులో ఉన్నవిషయాలు గూర్చే మాట్లాడుతావని రామానాయుడుఅంటే దానిలో ఉన్న యుద్ధవిషయాన్నిగూర్చి మాట్లాడకూడదని నిషేధిస్తూ 10 నిమిషాలు టైంయిచ్చాడు. రామనాయుడు మాట్లాడుతూ అధికార్లు రైతుసభలకు అధ్యక్షులుగా, ప్రారంభకులుగా ఉండకూడదనే కారణాలు చెప్తూ, రైతుసమస్యలకు, రాచకీయాలకు అవినాభావ సంబంధమనీ ఇవిరెండు విడదీయడానికి వీలులేదనీ, హిందూదేశంలో రాజ్యాంగనిర్మాణం నాటికి 90 మందిగల కర్షక, కార్మికుల శ్రేయోభి వృద్ధికోగాను వారిసంఘాలకు రాచకీయ సంబంధం వుండకూడదనడం హాస్యాస్పదమనిచెప్తూ, గెల్లిటీగారు చెప్పిన రైతుసంఘాలు, అధికార్ల సహకారం యీదేశంలో లేదనీ, యిందుకు పరాయి ప్రభుత్వమే కారణమనీ గూడా చెప్తూ, విగమించిరి.

తర్వాత యన్. వి. రంగాచారిగారు మాట్లాడడానికి అవకాశంకోర్తే నీవు రైతుకాదు, రైతువని సర్టిఫికేటు తెస్తే మాట్లాడనిస్తానని గెల్లిటీ శివ్యాడు, రైతుసంఘ సెక్రటరీ అయిన యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి గారు అన్నారు. అధ్యక్షులుండగా యితరులకు సంబంధం లేదనీ, అవసరమైతే తాను రైతోకాదో కృష్ణజిల్లా కలెక్టరునడిగి తెలుకోవచ్చుననీ రంగాచారిగారన్నారు. తర్వాత ప్రెసిడెంటు సదురుభాటుజేసి 5 నిమిషాలు అవకాశమివ్వగా రంగాచారిగారు మాట్లాడారు. తర్వాత ఏరూరు నల్లపరెడ్డి పెంచలురెడ్డిగారు తమగ్రామ యిబ్బందులగూర్చి నివేదించారు.

తీర్మానాల నిషేధము.

సబ్జక్టుకమిటీలేదు తీర్మానాలు యింతటైంలోపల యివ్వతుని కోరలేదు. తుమ్మల సుబ్బరామయ్యగారు నిర్బంధ యుద్ధపనూర్లనుగూర్చియు, రైతునాయకుడైన రంగాగారిని డిటెన్యూగా నిర్బంధించుట తప్పు వాటిని వదలవలసినదనియు, రెండుతీర్మానాలు తీసుకరాగా అధ్యక్షుడు యివి రెండూ రైతుసభలకు సంబంధించినవి కావనితోసివేశాటు. ఆతీర్మాలేమిటో అందరికి తెలియడానికె పెద్దగా చదువమన్నాగూడా అనుమతియివ్వలేదు. జిల్లాలో రైతులవద్ద అధికారులు నిర్బంధంగా యుద్ధచందాలు వసూలుచేస్తున్నా రన్న తీర్మానమున్నా, రైతునాయకుడైన రంగాగారి నిర్బంధమునకు సంబంధించిన తీర్మానమున్నా రైతులసభల్లో ప్రవేశ పెట్టకూడదన్న యీ ప్రెసిడెంటుగారి విజ్ఞానాన్నిచూచి ఏడ్వాలనో, నవ్వాలనో, ఆశ్చర్య పడాలనో తెలియకున్నది. ఇంతలో తీర్మానం పెట్టబోయిన సుబ్బరామయ్యను గెల్లిటీగారు గుచ్చి గుచ్చి ప్రశ్నలు వేయడం, బెదిరించినట్లు మాట్లాడు తుండడంచూచి, రామానాయుడు యిందునుంచే అధికారులు రైతుసభల్లో జోక్యంపుచ్చుకో కూడదనేది బోధపడుతున్నదని సభతట్టు మళ్లీచెప్పాడు.

రంగాచారిని కొట్టుట, బూట్సుకాలితో తన్నుట.

ఈకథచూచి సభలోకి రాచకీయాలు వచ్చేట్లున్నవని గెలిటీగారు చల్లగా వెలుపలకు జారారు. వారువెళ్ళగానే అఫిషియల్ తీర్మానాలుగాని, ఏతీర్మానాలుగాని తీసుకోకుండానే అధ్యక్షుడు సభ చాలించానని చెప్తూ వెళ్లిపొయ్యాడు. వారు ప్లాటుఫాం దాటగానే రామానాయుడు, రంగాచారిగారలు సభికుల నుద్దేశిస్తూ మీరు వెళ్ళవద్దనియు, మనం మాట్లాడుకుందామనియు చెప్తూ రంగాచారిగారు ప్లాటుఫారం మీదకు ఎక్కారు. ఇంతలో రైతుసంఘ సెక్రటరిన్నీ, యూనియన్ బోర్డు ప్రెసిడెంటున్నూ, యుద్ధకమిటీ కార్యదర్శిన్నీ, గెల్లిటీగారికిష్టుడున్నూ అయిన యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారు రంగాచారిగారిని ప్లాటుఫారం మీదనుండి క్రిందికి తోశారు. రంగాచారి చాలా పొట్టివాడైనందున ప్లాటుఫారంమీదకు అందీ అందకపోయినా లక్ష్మీనారాయణరెడ్డిగారినిగూడ క్రిందనుంచి తోశారు. రంగాచారిచెయ్యి తోయడానికి లక్ష్మీనారాయణరెడ్డివద్దకు పోయింది. వేరో వెంటనే రెడ్డిగారు రంగాచారిని ఒక పిడుగు చెంపదెబ్బకొట్టుతూ, బూట్సుకాలితో తన్నివాడు. రెడ్డిగారు ప్లాటుఫారంమీద, రంగాచారి ప్లాటుఫారంక్రింద ఉన్నందున రంగాచారికి మంచిదెబ్బలు తగిలినవి. తర్వాత ఇరువుర్ని తీసిర్దారు.

ఇంతలో ప్లాటుపారంమీద, సుందరాకాండ పారాయణంతో మూడునెలలు ఉపవాసంజేసి అవధ్యతస్నానమై ఎవ్వరూ గతిలేకపోతే దొరకించేచాలునని ఆకసానికి ఆహ్వానసంఘాధ్యక్షత పదవికి కొనిరాబడిన వాలభట్యమహర్షి ఆదిసెలను కులోద్ధారకుడు చలపతినాయుడుగారు, "ఇతర గాడిదకొడుకులువచ్చి యీగలభా చేశారని దూషించాడు. ఇతర్లంటే వీరిబుద్ధిలో ఎవరో? 21సం॥లుగా యీడివిజన్ లో వెంకటగిరిరాజ్య రైతుసంబంధఉద్యమంతో జోక్యం కలిగియుండి, ఈ తాలూకాలో రైతుసభ్యుల్ని ఎవరుచేర్చకుండా మాలగూర్చుంటే పుస్తకాలు తెచ్చియిచ్చి, పెద్దలనుబతిమాలి, రైతుసభ్యులను చేర్పించుటకు కృషిచేసిన రామానాయుడు యితరుడా? ఈ వూరిలోనే తాత్కాలికంగా కాపురముంటూ రాచకీయాల్లో జోక్యంపుచ్చుకుంటున్న రంగాచారి యితరుడా? ఈడివిజన్ లో సబ్ కలెక్టరుపని చేస్తు తనకు సంబంధంలేని వ్యవహారాల్లో ప్రవేశిస్తు నోటికొచ్చినట్లల్లా కాంగ్రేసును, వ్యక్తులను దూషిస్తూ యీ తాలూకా వానులకు మనస్సు నొప్పికల్గిస్తున్న గెల్లిటీగారు యితరుడా? అజ్ఞాతవాసంలోఉండి, యుద్ధకమిటీకిగప్ప యితరసభలకు తన్నెవ్వరు పిలవకుండడాన్నిబట్టి ఎవ్వరు దిక్కులేకపోతే పిలిచింకే చాలని వచ్చి సభానియమాలుగూడ తెలిసీ తెలియకుండా వ్యవహరించిన గోవిందురెడ్డిగారు యితరుడా? మీరే నిర్ణయించుకోండి.

తర్వాత ఆ రాత్రి చినరామస్వామి దేవళమువద్ద పెద్ద బహిరంగసభ జరిగింది. మూడు నాలుగు వేలజనం వచ్చారు. ఇంద్రగంటి కాంత్రిసు రాచకీయులను గూర్చిన్నీ, రామానాయుడు, రంగాచారి గారలు అవాడు రైతుసభ పేరుతో జరిగిన బూటక నాటకాన్ని గూర్చిన్నీ, లక్ష్మీనారాయణరెడ్డిగారి దౌర్జన్యాన్ని గూర్చిన్నీనుచ్చటించిరి. అదౌర్జన్యాని అందరు నిరసించి ఉమ్మివేసిరి. అతన్ని ప్రెసిడెంటుగా రాజీనామా పెట్టిపొమ్మని కేకలు వేసిరి.

5 తేది రాత్రి యుద్ధనిధి (రెడ్ క్రాస్ కు కాబోలు) నాటకంఏర్పాటు చేశారు. దానికిముందుగానే టిక్కెట్లు అమ్మారు. ఆనాటకం విజయవంతంగా జరగడానికిన్నీ, గెలిటిగారికిని లక్ష్మీనారాయణరెడ్డిగారు అవకాశం గల్పించి వారి మెప్పు మన్ననలు బడయడానికిన్నీ జరిగిన తతంగమేగాని మరేంగాదు. అందుకనే అధ్యక్షుడుగా పిలిస్తే దళయ్య తప్పుకున్నాడు; ఆహ్వాన సం అధ్యక్షుడుగా ఎన్నికొంటే పెల్లెటి వెంకట్రామరెడ్డిగారు రాజీనామా యిచ్చాడు.

★

లక్ష్మీనారాయణ రెడ్డిగారికుటుంబం మధ్యలో చితికి పోయినా నిన్న మొన్నటిదాకా గ్రామమంతా వీరిమీద అభిమానంకల్గియుండింది. కాంగ్రెసుపేరుతో యూనియన్ అధ్యక్షుడు కావడం, తర్వాత దిన దినం జారి జారి మరికి కూపందాకా రావడం, నిన్నటి సభలో రెడ్డిగారి గౌరవప్రతిష్టలు ఏమన్నా నిలవలోఉంటే అవన్నీ చల్లకాలవలో కలిసిపోవడం జరిగింది.


★

ఈయుదంతంచూస్తే ప్లాటుపారం స్పెన్సరు రిఫిరెష్ మెంటు రూములోనుండి తెరుగావచ్చాడా అనిపిచింది.

★

ఏనుగ వెంకట వర్నారెడ్డిగారి సత్యాగ్రహ ప్లాటు పారంమీద గెల్లిటీగారికి వ్యతిరేకంగా మాట్లాడినదినం మొదలు రెడ్డిగారికీ రంగాచారిమీద యీక్రోధం ఉన్నదంటారు. ఏమైనా అయ్యే! ఈలాంటి వ్యక్తులలో గెల్లిటీగారు పాహచర్యం చేయడం ఏమీ తగియుండలేదు.

—మా. విలేకరి.



జమ్మలపాళెం హరికథ.

కేతిరెడ్డి నారపరెడ్డి పుత్రిక వివాహ సంబర్భమున 28 తేదికి హరికథా కాలక్షేపము జరిగినది.

రాజమండ్రి వాస్తవ్యులు కొమ్మూరు బాలబ్రింహ్మానంద దాసుగారు సీతా కల్యాణమును చెప్పిరి. దాసుగారికి సంగీత, సాహిత్యముల యందు చోరవ, కవిత్వ జ్ఞానము, శారీర సంపత్తు ప్రియభాషణము ఉన్నందున వీరి కథకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. దాక్షిణాత్య పోకడ, కొత్తమట్లు ఉంటే మరింత రాణిస్తుంది. మధ్య మధ్య అంతరాయాలు కల్పిస్తున్నందున నాటికథ అనుకున్నంత రక్తి కట్టలేదు.

మధ్యలో నటేశంగారి హాస్యరసంగూడా వంచి రుచిని గల్పించింది. వీరిరువురిని వరునిపక్షమున యథోచితపారితోషికముచే సత్కరించి రసజ్ఞతను చూపిరి.

★

1 తేది అల్లూరులో మన కోపూరు రామమూర్తి గారి నందనార్ హరికథా కాలక్షేపంగూడా దర్శించే అవకాశం కలిగింది. పద్యం - పాట బాగున్నది. అంతే!

★

12 తేది జిల్లాబోర్డుసభ జరుగుతుంది.

★

మున్సిపల్ కమీషనరుగారికి

అయ్యా! పెనక ఉద్యోగులచేతికి మెరుగువ్రాసి హెచ్చుపన్నులు తప్పించుకొన్నవారు కొందరుంటే ఈడ్వదవచ్చును. అట్టిని హెచ్చించండి, ఆ దొంగల్ను పట్టుకోండి మేం సంతోషిస్తాం. కాని మీరు హెచ్చించిన పట్టీచూస్తే అదిగాదు, తలతోక లేకుండా ఉన్నది భాగ్యవంతులసన్నా పన్నులుకట్టి అప్పీళ్లు కమిటీచేత తగ్గించుకో గలరు. గాని పేదా సాదా కట్టి అప్పీలు చేయలేరు. కావున మీ తీర్మానమే వారికి ఆఖరు. మీరు పొరపాటుచేస్తే పాపం అనుభవించ వలసి ఉంటుంది. కావున మీవద్దకు వచ్చిన అప్పీళ్లకు స్వతంగా తన్ఖీచేసి దేముడి ముఖంచూచి న్యాయంగా పరిష్కరించండి.

★

కనుమళ్ల సుబ్బరామయ్య

వీరు 5 తేది కావలిలో సత్యాగ్రహం చేసిరి. డి. మే. విచారించి 6 వారాలు కఠినశిక్ష, రు 25 జుల్మానా, బి. క్లాను.

★

కేతిరెడ్డి వెంకురెడ్డి

వీరుగూడా 5 తేది ఉ॥ కావలిలో సత్యాగ్రహమొనరింపగా వెయ్యిరూపాయలు జుల్మానా విధించబడెను.

★

కోవూరులో

రింగ్ పేటలో అరెస్టయిన శివయ్య, విశ్వనాథం, నాగేశ్వరరావు, గార్ల కేసు 17 తేదికి వాయిదా వేయబడినది.

★

వెల్లూరు వెంకటశేషయ్య పేర్ని కందుకూరు డి. మే. విచారించి 4 మాసాలు క. శిక్ష విధించబడెను.

—విమర్శకుడు.

ఇండియా సమస్య

—*—

(3-వ పేజి తరువాత)

కంగా నొక్కి చెబుతూ, ఇండియా రాజకీయ జీవనంలోని ముఖ్య సమస్యను మనం గుర్తించలేదు.

ముస్లిములు సాంఘిక, రాజకీయ వైజ్ఞానిక మత విషయిక రక్షణలను కోరవచ్చును. అందుకు హిందువులు సాధ్యమైనన్ని గ్యారంటీలు ఇస్తామంటున్నారు. హిందూమతం ఒకర్ని తిప్పలు పెట్టే మతంకాదు. ముస్లిములు పీడిత మైనారిటీగా వున్నారని ముస్లిం తీవ్రవాదులు చెప్పే మాటలు హాస్యాస్పదమైనవి. నాల్గు రాష్ట్రాలవాళ్ళు (ముస్లిములు) పరిపాలిస్తున్నారు. మిగతా వాటి మంత్రివర్గాల్లో వీరికి భాగంవున్నది.

కాంగ్రెస్ అధ్యక్షుడు ఒకగొప్ప ముస్లిం మత కర్త, నిజానికి భారత రాజకీయాల్లో ఉదయించే కర్షక సంస్కారం, పన్నుల విధింపు, జనసౌకర్య అభివృద్ధి సమస్యల్లో మున్నగు సమస్యల్లో మత ప్రసక్తి ఏమున్నది?

నిజమైన విభేదములివి:- కర్షకుడు, భూస్వామి, కార్మికుడు, యజమాని, ఋణగ్రస్థుడు, ఋణదాత. మంచి హృదయంతో కృషిచేస్తే ఈ తరగతుల వారిమధ్య కలహం చెలరేగకుండా కాపాడవచ్చు.

ఆమెరీగారు కొత్తగా చేసిన కొన్ని వింత సూచనలివి:- ... ఫెడరల్ కేంద్రములోకన్నా రాష్ట్రాలకు ఎక్కువ అధికారం ఆరాష్ట్ర సరిహద్దులను కొత్తగా నిర్మాణం చేయవచ్చును. ముస్లిములు, హిందువులు అని మతంవారీగా లేకుండ, వృత్తిప్రకారం వోట్ల పట్టిక నిర్ణయంకావచ్చును.

ఈసూచనలు భారతీయులు అంగీకరిస్తారా లేదా అని విచారించే ముందుగా లిన్లిత్గో ప్రభువు (వైస్రాయి) గారి చీకట్లో చిందులాట మానేసి కొత్తగా మళ్లీమనం ప్రకటన చేయవలె.

సమస్యా పరిష్కారానికి సూచనలు.

1. నూతన వాతావరణం కల్గించడానికి, మొదట కాంగ్రెస్ ఖైదీలందరిని విడిపించవలెను.

2. అప్పుడు మితవాద ప్రముఖులైన సప్రూ, జయకర్ గార్లను మధ్యవర్తులుగా వుండమని కోరవచ్చు.

అయితే జిన్నాగారి తెరుగుబాటును విరుగుడుగా ఇతర ముస్లిం పార్టీలవారిని సంప్రతింపులకు ఆహ్వానం చేయవలసి వుంటుంది.

కాంగ్రెసువారుకూడా పంపర్యములను పర్యాలోచించి నూతన దృక్పథము నవలంబించగల ప్రతినిధులచే సంప్రతింపులకోసం ఎన్నుకుంటారని ఆశించవచ్చు.

లిన్లిత్గో ప్రభువు సమాధానం కుదర్చలేను అమెరీ స్వయంగా ఇండియాకు పోకూడదా? అక్కడనుంచి ముఖ్యులు కొందరు ఆ తగాయిదా ఇక్కడకు రాకూడదా?

3. జాతీయప్రభుత్వం అనంగానే మంత్రియుద్ధనలసిన పనిలేదు. శాసనసభకు జవాబ్దారి గలిగిన సమష్టి మంత్రివర్గంగదా వైస్రాయిగారి విస్తరింపబడిన కార్యవర్గం ప్రవర్తిస్తే, చట్టప్రకారం కాకపోయినా, ఆచారప్రకారం అది కాబినెట్ అవుతుంది. ఇక సైన్యం మొదలగు ముఖ్య విషయాల్లో, యుద్ధం విపోయేవరకు కంట్రోల్ విషయంలో ఏదో ఒకవిధమైన అగ్రిమెంటుకు రావడానికి భారతీయసభ్యులు అంగీకరించగలరని ఆశించవచ్చు.

యుద్ధం విపోయినవెంటనే భారతీయులే తమ రాజ్యాంగాన్ని తయారుచేసుకునే హక్కును తక్షణమే పార్లమెంటు తీర్మానంద్వారా స్థిరపరచవలెను......అందులో ఏ ఒక్కమైనారిటీకి లేనిపోని యిబ్బందికల్గించే అధికారం యివ్వకూడదు. అన్ని మతములవారికి సమానమైనరక్షణ లివ్వబడునని స్పష్టం చేయవలెను......ఇండియాకు డో మినియన్ అనే నామధేయమివ్వడే యిచ్చి, తర్వాత పూర్తి రాజ్యాంగాన్ని నిర్మాణం చేయవచ్చు.

ఇటువంటి ప్రయత్న మేదో ఒకటిమనం చేయవలె. మన జవాబ్దారీని తప్పించుకునే నిమిత్తం జిన్నాగారిని విసిరూగించుకునే విభజించి పాలించే పక్షంలో అచిరకాలంలోనే ఇండియాను మనం పోగొట్టుకొని, యుద్ధంలో మన విజయభేరికి కళంకం తెచ్చుకుంటాం.

పొన్నూరు

మే నెలలో ఈవూరిలో శ్రీ భావనారాయణ స్వామి తిరునాళ్లకు స్వదేశీవస్తు పశుక్రీడా ప్రదర్శనములు, వ్యాయామ పోటీలు జరుగును. చుట్టుపట్ల గ్రామాలవారు ఆహ్వానసంఘ ప్రయత్నం చేస్తున్నారు

నిప్పుపెట్టెలమీద 150 లక్షల అధనపుపన్ను.

నిప్పుపెట్టెలమీద విధిస్తున్న సుంకపురేటును రెండింతలు చేశారు. కనుక ఎక్కువగా ఇప్పుడు 150 లక్షలు ఆదాయం ప్రభుత్వానికి వస్తున్నది. ఇందుకనే సగదా చినడబ్బు అగ్గిపెట్టె అర్ధణా అయింది.

విమానాలు తయారు

అమెరికాలో జనవరి మాసంలో 1036 విమానాలు తయారైనవి. వాటిలో 957 విమానాలను ఇంగ్లండులోని సైనికశాఖావసరాలకూ ఇస్తారట.

* బర్మా వార్తలు *

—*—

ఇండియా - బర్మా

ఎగుమతి దిగుమతి లెఖ్ఖలు.

బర్మానుండి ఇండియాకు ఎగుమతి చేయబడిన సామానులకిమ్మతు రు 20,30,00,000 లు. ఇండియానుండి బర్మాకు ఎగుమతిఅయ్యే సరకులవెల రు 10,71,00,000. దీనివల్ల, ఇండియా బర్మాకు 10 రూపాయల సామగ్రిని ఎగుమతిచేస్తే బర్మా 20 రూపాయల సామగ్రిని ఇండియాకు ఎగుమతి చేస్తుందిఅని తెలుస్తున్నది. గత సంవత్సరంకంటే ఈ సంవత్సరం బర్మా ఎగుమతుల విషయంలో మూడుకోట్ల రూపాయలుతగ్గింది. ఇండియా ఎగుమతుల్లో 2 కోట్లు జాస్తిఅయింది.

*

లంచగొండితనం విచారణ

ఇందునుగురించి విచారణ చేయడానికి ఏర్పాటైన కమిటీవారి రిపోర్టు ప్రకటించబడి సెప్టెంబరు 23, 1940 తేదీన సెనేట్‌లోను సెప్టెంబరు 27 వ తేదీన లోయర్ హౌస్‌లోనూ చర్చ జరిగింది. ఇంతకూ ప్రభుత్వం వారికి విచారణసంఘం వారిమీద విశ్వాసం లేదని తెలుస్తున్నది. రిపోర్టులో కొన్ని పేరాలు మంత్రుల నడవడికి సంబంధించినవట. వాటిని రిపోర్టునుండి మంత్రివర్గం వారు తీసివేశారట.

మొత్తం కమిటీవారు 68 సిఫార్సులుచేసారు. 338 గురు సాక్షులను విచారించారు. ఇంతచేసినూడా రిపోర్టు సమగ్రంగా లేకపోతే ప్రయోజనం వుండదు. కాబట్టి బర్మా ప్రభుత్వంవెంటనే చర్యతీసుకొని లంచగొండి పిశాచిని తరుమవలెను.

*

గవర్నరుగారి ఉపన్యాసం

ఫిబ్రవరి 18 తేదీన బర్మాగవర్నరుగారు శాసనసభలో ఇట్లా ఉపన్యసించారు. "......మంత్రుల కౌన్సిల్ వారి నిశ్చయప్రకారం బర్మా ప్రజాప్రతినిధిసభ జీవితాన్ని ఒకసంవత్సరం పొడిగించమని బర్మాస్టేట్ సెక్రటరీకి నేను తెల్పగా వారు వీలులేదనిచెప్పినారు. మీఎదుట ఈసభలో ఉపన్యసించడానికి ఇదే ఆఖరుసారి. ధృతి గమనంతో ముందుకుపోవలసింది. మీకు నా వీడ్కోలు వందనాలు!!"

*

ఎవరయ్యా కోరంగీలు?

తెలుగువారు బర్మాకు పోగానే కోరంగీలౌతారా? ఎన్నటికీకాదు. అయ్యగారంగల్లి తెల్గువారు ప్రవర్తిస్తు మీరెవరయ్యాఅంటే "ఆలో రంగీలము" అని చెప్పకుండా తెలుగువారము అని గట్టిగాచెపితే సెన్సస్‌లో కోరంగీఅనే పెద్దమాట పోయి ఒక్కగా తెల్గువారు అని వస్తుం ది.బర్మా ఆంధ్రులందరికీ ఇదియే 'ఆంధ్రవాణి' హెచ్చరిక.

★

సరకుల పడవలబిల్లులు

శ్రీ ఆ. నారాయణరావుగారి పడవ కళాసీలకు న్యాయంకల్గించే పడవలబిల్లును, ధాన్యపుబిల్లును, రెండు ఒకవారంలోగా ప్రజాప్రతినిధి సభలో త్వరలో విచారణకు రానున్నవి. రెంటినీ కలిపి ఒక్కటేబిల్లుగా మార్చవచ్చును.

రంగూనులో అరెస్టులు - ఇండ్లసోదాలు.

బర్మా రక్షణ చట్టంక్రింద స్వతంత్ర ధకిన్ పార్టీల ప్రముఖ సభ్యులను అరెస్టుచేయడానికి వారిండ్లు సోదాచేయడానికి రంగూను పోలీసువారు ఫిబ్రవరి 14వ తేదీన చాలా హడావుడిచేసారు. డా. బామా గారి ఇంటిని సోదా చేశారు. డాక్టరుగారు ఇంకా జైల్లో నేవున్నారు. వీరి సోదరుడు డాక్టరు బాహాన్ గారి ఇల్లుకూడా సోదాచేశారు. ఈ విధంగా చాలాఇండ్లు సోదాచేయబడినవి, చాలామంది అరెస్టు చేయబడ్డారు. ఫేయర్ వీధులలో బందూలా మాగ జైన్ అధిపతులైన బందూలా ఊస్ సేన్‌గార్ని స్వగృహంలో అరెస్టుచేసారు. ఈఅరెస్టులవల్ల పౌరులలో చాలా ఆందోళన గల్గింది. అరెస్టు అయిన వారందరూ రంగూన్ సెంట్రల్ జైల్లో వున్నారు.

నాన్‌కోఆపరేషన్, శాసనోల్లంఘనములందు శిక్షింపబడినవారు మ్యునిసిపాలిటీలు జిల్లాబోర్డులలో ఉద్యోగులుగా వుండరాదనే నిషేధాన్ని తొలగిస్తు అదివరకు చట్టంలో నిబంధనవుంది. ఆ నిబంధనను తొలగించు ఒకసవరణను మద్రాస్ ప్రభుత్వంవారు ఈవారం గెజట్‌లో ప్రచురించారు. దీన్నిగురించి ఆక్షేపణలు 2 నెలలులోగా తెల్పుకొన్నచో సవరణనుగురించి పునరాలోచన చేస్తారని ప్రకటించబడినది.

శ్రీకృష్ణ భగవానుని సాక్షాత్కారమునందుటకు ఒకే మార్గము



శ్రీ విరాట్ స్వరూపము.

ప్రత్యేక తగ్గింపు ధరలు

2 పటములు చేరి రు. 3-0-0

(పోస్టేజి ప్రత్యేకము)

(ఆర్డరుతో అడ్వాన్సు పంపుడు)

అడ్వాన్సు లేక పటములు పంపుటకు వీలుపడదు.

20" × 28" అం॥ సైజుగల 12 రంగులలో దళసరి కాగితము మీద జర్మనీలో ముద్రించబడిన శ్రీ గీతారహస్య చిత్రములతో మీ గృహముల పావనము గావించుకొని, భక్తి పారవశ్యములతో భగవత్కృపను పొందుడు. వేలకొలది భక్తుల గృహముల నలంకరించి యున్నవి. నేడే మీ గృహమును గూడ నలంకరించుకొనుడు.

ఆర్డరు యిచ్చువారు అడ్రస్సు పూర్తిగాను జిల్లా తాలూకాలను స్పష్టముగా తెలుపవలెను. వలయువారు గిరుల అడ్రెసులకు వ్రాయుండి—

హెడ్ ఆఫీసు: ఎం. టి. స్ట్రీట్, ప్రొప్రైటరు,

శ్రీమద్గీతాలయ. 230, దేవరాజమొదలివీధి, మదరాసు.



శ్రీ గీతా స్వరూపము



ది ప్రీమియర్ బ్యాంకు

ఆఫ్ ఇండియా లిమిటెడ్ నెల్లూరు.

హెడ్డాఫీసు :: మద్రాసు.

ఈక్రింది రేట్ల ప్రకారం ఫిక్సెడు డిపాజిట్లు తీసుకొనబడును:

6 నెలలకు వడ్డీ రేటు నూటికి సం॥ 1-కి రూ 3—8—0
12 నెలలకు వడ్డీ రేటు నూటికి సం॥ 1-కి రూ 4—0—0
24 నెలలకు వడ్డీ రేటు నూటికి సం॥ 1-కి రూ 4—8—0

2500 రూపాయలు ఆంతకు పై మొత్తములలకు ప్రత్యేకవడ్డీరేట్లు కరెంట్, సేవింగ్సు బ్యాంకు అకౌంట్లున్నవి. ఇంకా అన్ని విధములైన బ్యాంకు బిజినెస్ చేయబడును. బ్యాంకువారికి వ్రాస్తే వివరములన్నీ తెలుపబడును.

కె. యస్. హెబ్బార్,
ఏజంట్, నెల్లూరు.

పెరసనల్ ఫిలింసర్వీస్

ఫిల్మ్‌స్టుడియోలకు
పలయము
అందమైన క్యూరియో సెట్టింగులు
సైనా మత్స్యనా దీపస్తంభములు
బ్యాండ్ దీపకాంతులు
క్లాజని పాత్రములు
నుత్స్యనా పాత్రములు
ఇత్తడిగిన్నెలు, పాత్రములు, తాంబాళములు
నగయిరా
పెనియా తివాసీలు
ఇత్తడి కెమ్మలతో సహా వున్న తాంబాళాలు
నగలు
చిత్రములు
నుస్తులు, విగ్గులు, విగ్రహప్రతిమలున్నగైరాలు
బాడుగకు యివ్వబడును.

అమృతసాలామిశ్రీ

దేశీయ ఔషధములలో నపుంసకత్వమును నిర్మూలించునట్టిది యిదియొక్కటియె. శరీరమును ధారుఢ్యపరచి చక్కని కండర పుష్టిని గలుగచేసి మనోశక్తిని పెంపొందపరచి, సర్వవిధములైన వాతరోగములను పోగొట్టి, నరములకు పటుత్వమును ఇచ్చుటయేగాక రసాయనముగ పనిచేయును. దీనిని ఇంద్రియస్కలనము మొదలుగాగల దుర్బలమును గలిగించెడి వ్యాధులను గలవారందరు నుపయోగించవచ్చును. యిది యింద్రియమును గట్టిపరచుటలో ప్రభ్యాతివహించియున్నది. యిది రక్తమును శుద్ధిపరచునట్టి గుణమును బొందియుండుటచే, కుష్ఠు, తీయ, పూలలు, అన్నివిధములైన మేహంబులు కొరుకు, సవాయి, వానివలన గలుగు చుండెడు ఉపద్రవములను బోవడమను.

యిందుపయోగించిన ముఖ్యౌషధములు: వంగము, పీలాజిత్తు, భృంగి, ఆర్ద్రకము, లోహము, సాలమిస్రీ, సఫేదుమిస్రీ, అక్రూట్, బాదం, గసగసా, మూలబీలకర్ర, భూచక్రగడ్డ, దంతేవాలుడు, గ్రంథితగరం, వెదురుప్పు, మర్కటబీజము, ఫరంగిచెక్క, మొదలుగాగల పుష్యకరమునైన వనమూలికలు చేర్పబడి యున్నవి.

మోతాదు:- 1 రత్తి మొ 1 టీ॥ వరకు దినమునకు రెండు పర్యాయములు భోజనానంతరంబు తీసికొని కొంచెము పాలను త్రాగ వలయును.

చర్యము: కాగము, పులుపు, ఇవ, మొదలైన వానిని పాత్యమైనంత వరకు తగ్గించ వలయును. వెల పౌ 1 కి రు 3-0-0.

—డాక్టరు. గిరిగారు,
18 బాల్ ఫోర్ రోడ్డు,
కీల్‌పాక్, మద్రాసు.

నెల్లూరు జిల్లా
కో ఆపరేటివ్ బ్యాంక్ (లిమిటెడ్.)

నం. 2523

స్థాపితము — 1918. నెల్లూరు, బ్రాంచి: కావలి.

అధ్యక్షులు:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జమీందారు)

సీజను డిపాజిట్లు రూ 1000-0-0 లు, అంతకు పై బడిన మొత్తము 6 మాసములు వాయిదాకు నూటికి సంవత్సరము 1-కి రూ 2-8-0 ల వడ్డీ చొప్పున హెడ్డాఫీసులోను, కావలి బ్రాంచిలోను తీసుకొనబడును.

వివరములకు బ్యాంకి సెక్రిటరీ నెల్లూరికి గాని, లేక బ్రాంచి మేనేజరు కావలికి గాని వ్రాయవలెను—

నెల్లూరు 7—12—40 } ఖం. కృష్ణారావు, సెక్రిటరీ.

నకలుమందులను చూచి
మోసపోకుడు.
40 సంవత్సరములుగా ప్రఖ్యాతి
జెందిన దివ్యామృతము



అమృతాంజనము




తామర మందు

సకలవిధములైన చర్మ
వ్యాధులను రెండేపూతలతో
నిర్మూలము చేయును

PARALYSIS CURE

పక్షవాతము, నకు





అత్యుత్తమమైన రంగూన్ వజ్రములకు

నవనాగరిక ఆభరణములకు, రజిత గృహోపకరణములకు

నమ్మకమైన స్థలము

"శేట్. బాబులాల్ జవాహర్ మల్ అండు కో"

మీ విశ్వాసములకు పాత్రులైన నగల వర్తకులు,

"జయలక్ష్మి విలాస్"

చిన్న బజారు, BJN నెల్లూరు.

ఎనామల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు వెండి పట్టి-గొల్సు రకములు తయారు చేయించువారు

వివిధ డిజైనుల వెండి పట్టి గొల్సు రకములకు మొత్త విక్రయదారులు



ఒకసారి "వెల్‌కమ్" బీడి త్రాగినచో దానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—

రేడియో మార్టు

(కోమలవిలాస్ థియేటరు మిద్దెపైన)

ట్రంకురోడ్డు, నెల్లూరు.

గవర్న్‌మెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవము గల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును.

క్రొత్త రేడియోలు, వాటిసామాను, రేడియం బ్యాటరీలు కూడ సలిసుగా దొరుకును—

స్త్రీ వశీకరం

మీరు స్త్రీని తృప్తిపర్చలేని యడల మా జీవమిత్ర ను



ఒక్క సీసా తెప్పించి వాడి చూడుడు కండపుష్టి వీర్య వృద్ధి బలము కాంతి సంభోగానికి సంతానప్రాప్తి స్త్రీ వశీకరణం తప్పక కల్గును గుణము లేనియెడల మీరు పంపిన్న చేయబడును.

సీసా 1-కి రు 1—8—0.

యల్. వి. శాస్త్రి అండు కో

ముస్తఫాబాద్

పెండేకి పోస్టు — (మైసూరు) ఓంగోలు

మోహాదు-

ఇంజక్షనువలె పనిచేయును

ఎలిగర్ శాప్‌డల్

అన్ని రోగములకు గంటలలో పనిచేయును.

రెండు మోతాదులలో సగము గుణము. వాల్గుమోతాదులలో పూర్తి గుణము.

ఆరు మోతాదులలో శాశ్వత గుణము. భయం లేదు! పిచ్చి కారీ లేదు!

గనేరియా ఎంతకఠినమైనదైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైన దైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలును మరియు మంట నిమిషములలోతగ్గును గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తశక్తిని పుట్టించి మిలమిలలాడు రోజున్ను, ఈల్లాసమును గలిగించును.

ఒక్క మోతాదు గల పెట్టె 1-కి రు 0—13—0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము

సోల్ డిస్ట్రిబ్యూటర్స్: ఆణి అండు కో, బెజవాడ.

నెల్లూరుజిల్లా ఏజంట్లు:—సి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.

స్టాకిస్టులు:—జి. సుబ్రమణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్‌కో, నెల్లూరు; M S రామా ఫార్మసీ, ఆత్మకూరు; అల్లూరుడ్రగ్ స్టోర్సు, అల్లూరు; షేక్ మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోపాల్ దాస్, వడుగుపాడు; అప్పా అండ్‌కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు; అబ్బాపియా మెడికల్ హాల్, కాకినాడ; ఎ. యస్. రావు అండ్‌కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ది సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలోగో విక్రయం.



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.

ట్రేడ్ మార్క్



రిజిష్టరు 2480

కాకర్ల కామాత్యయ్యగారి

పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్ర వాతం, చచ్చు, తిమ్మిర్లు పుడిచ్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటిను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాత్యయ్యగారి ఫోటోమార్క్‌గల ఔషధములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించు చున్నారు గనుక ఫోటో ట్రేడ్‌మార్క్ గమనించిచూడుడు.

8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు,

183 కాకర్లవారివీధి, నెల్లూరు.



డాక్టర్ సి. ఎ. కె. చార్య



పల్సు స్పెషలిస్టు

బృందావనం,

నెల్లూరు.

ఆంగ్లవైద్యమందు పాడిని బట్టీంచి, పాధ్యా పాధ్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్ టేషన్ ఫీజు రు 1-0-0

ఇవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

నమ్మకమయిన నగంవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్న బజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి లేనిని ఆర్డరుయిస్తే వెంటనేచేసియివ్వబడును.



డాక్టరు. కె. వి. నాయుడుగారి

పవనామృతం (Regd.)

కన్ను, మూతి పంకరబోవుట, మాటకొంతకుగా నుండుట, కాలు, చెయ్యి పడిపోవుట, నడుము క్రిందిభాగము చచ్చివడుట మున్నగువాత వ్యాధులను శ్యాగంటీగా నివారణచేయును—

వారం మందు వెల రు 5-0-0

డాక్టర్. కె. వెంకయ్యనాయుడు,

తిరుపతివారివీధి, నెల్లూరు.

ఉచితము.

మీరు గనేరియా (సెగ లేక చన్నుకాక) అను వ్యాధి మండి బాధపడుచున్నచో మాకు వ్రాయుడిని:

"నెగరోగము"

అను పుస్తకమును పంపుదుము. పోస్టు కార్డు లక్ష 0-0-9 పోస్టు టిక్కను పంపినచో తక్ష ణమే నందరమను పుస్తకము ఉచితముగా పంపెదము—

గనోలేట్ లేబరేటరీ,

నెల్లూరు.

గెలవండి!! ప్రవేశ రుసుము 4 అణాలు మాత్రమే గెలవండి!!!

రు. 25,000 బహుమానాలు

Navajeevan prize Puzzles Regd. by Govt. under Indian Partnership Act. 1932 By Section 58 (1) Rule No.25.

ఈ ఫలితాలు శాలూకు సీలుఆన్సరు మద్రాసు ఏషియాటిక్ బ్యాంకు లిమిటెడ్‌లో వుంచితిమి - సీలుఆన్సరు బ్యాంకు మేనేజరుగారి సమక్షమున విప్పబడును—

బహుమతులు:—రూ. 15,000 లు మా సీలు ఆన్సరుతో సరిగాపంపినవార్కి, రు 5,000. మా సీలుఆన్సరుతో 3 వరుసలు రైటుగావున్నవార్కి, రు. 2,500. లు మా సీలు ఆన్సరుతో 3 వరుసలు రైటుగా వున్నవార్కి, రు 1,500 లు. మా సీలు ఆన్సరుతో 1 వరుస రైటుగావున్నవారికి రు 1,000 లు ఎక్కువ చతురములు పంపినవారికిన్ని యివ్వబడును—


Key Solution I. A.
Total No 34

11	13	2	8
4	6	9	15
14	12	7	1
5	3	16	10

We hereby certify that the above is the solution in original deposited with us by Navajeevan Prize Puzzles on 10-2-1941 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

Madras, 1-3-'41.

FOR THE ASIATIC BANK LTD
R. Sellwam
Manager



ప్రవేశరుసుము 1 చతురానికి 4 అణాలు:
5 చతురములకు 1 రూపాయి
ముగింపుతేది 12-3-41 ఫలితములు 20-3-41

ఈ చతురములలో 2 మొదలు 17 వరకు గల అంకెలువాడి; వేసిన అంకెలు తిరిగి వేయకుండా, నిలువు, అడ్డను, మూలగాను వేసి కూడినచో మొత్తం 38 రావలయును. తెల్లకాగితముమీద ఎన్నిచతురములైనను వేసి పంపుకోవచ్చును. ప్రవేశరుసుము 1 చతురమునకు 4 అణాలు, 5 చతురాలకు 1 రూపాయ చొ॥ మనియార్డరు ద్వారాగాని, పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపి అట్లు కట్టిన మనియార్డరురశీదును చతురములతో జతపర్చి ఈక్రింది చిరునామాకు పంపాలి. ముగింపుతేదినాడుకూడ మీవూరునుంచి మనియార్డరు చేయవచ్చును. ముగింపుదినము దాటినతరువాత పంపబడుచున్న ఆంగీకరింపబడవు. ఫలితాలు కంగా యీపోటీలో పాల్గొనేవారు మా కార్యాలయంలో చెల్లించి రసీదు పొందవచ్చును. బహుమతుల పట్టికకోసము ప్రతిపోటీదారు 0-1-3 స్టాంపు పంపవలయును. సామ్యపంపకుండా చతురములు పంపిన అవి కాన్సల్ చేయబడును. ప్రవేశరుసుమునుబట్టి బహుమానాలు మార్చబడును. ఈ పోటీకి సంబంధించిన అన్నివిషయాలకు మేనేజరుగారి నిర్ణయానికే కడపటిది. మీరు పంపు చతురములు పోస్టులో తప్పిపోయిన అందుకు మేము జవాబుదారులముకాము. ఈ పజిలుకు సంబంధమైన ఉత్తర ప్రత్యుత్తరాలు యింటర్వ్యూలు జరుపబడవు.

మనియార్డర్లు చతురములు అన్నీ ఈక్రింది చిరునామాకు పంపండి.

మేనేజరు: నవజీవన్ ప్రైజు పజిల్స్, (Z N.)
142, తిరువత్తియూరు హైరోడ్డు, చాకలపేట, మద్రాసు.

సత్యాగ్రహ వార్తలు

2 వ పేజీ కొరవ.

పర్యటన కార్యక్రమం.

[వెంకటగిరిలో ఇదివరకు సత్యాగ్రహంచేసి విడుదలైన శ్రీ యం. తిరువెంగళంనాయ్డు, పో. శిద్దులయ్య, చి. వెం. కృష్ణయ్యగార్లతో శేషయ్యగారుకూడా కల్సుకోని మార్చి 5 తేదీనుంచి గ్రామాదుల్లో ప్రచారంచేస్తున్నారు. బంగారుపేట మాటుమడుగు, మోపూరు, ఆల్తూరుపాడు, కమ్మపల్లె మాచుకోని 10 తేదీకి మాధవాయపాళెం చేరుతారు.

★

నెల్లూరునుండి బళ్లారికి.

శ్రీ రావి అచ్చయ్య, పింగళి వెంకటసుబ్బయ్య గార్లను మార్చి 8 వ తేదీన నెల్లూరుసబ్ జైలునుంచి బళ్లారిసెంట్రల్ జైలుకు తీసుకొని పోయినారు.

★

వేలూరుజైల్లో.

వేలూరుసెంట్రల్ జైల్లోఇప్పుడు 78గురుండిటి న్యాలువున్నారు. ఆచార్యరంగాగార్ని ఇతర్లతో కలుపకుండా ప్రత్యేకంగా వుంచినారట.

★

శ్రీ వెంకటనారాయణరెడ్డి, కమతం షణ్ముఖంగార్లు

ఒకసారి శిక్షలొంది విడుదలైవచ్చిన వీరిద్దరు యం. యల్. ఎ. లు మళ్లీ మార్చి 15వ తారీఖున —రెడ్డిగారు నూతూరు పేటలోను, షణ్ముఖంగారు వెంకటగిరిలోను, సత్యాగ్రహంచేయుదురు.

కారూరు సబ్‌కలెక్టరుగారి సత్యాగ్రహం

కారూరు సబ్‌కలెక్టరు శ్రీ హసన్ ఐ. సి. యస్. గారు కారూరులో మార్చి 2 తేదీ సత్యాగ్రహం చేసిరి. అంతకుముందురోజే —శ్రీహసన్‌గారు రేపు సత్యాగ్రహమొనరింతురు "హిందూదేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యము ఎట్లు సమ్మతము" అను విషయమును విపులీకరింతురు— అనువాక్యములను కల్గిన కరపత్రములను వూరంతా పంచిపెట్టబడినవి.

కొన్నివేలజనం సభాస్థలంలో నుమిగూడగానే యుద్ధానికి అనుకూలమైన ప్రచారంగా లిస్తు, కాంగ్రెసునాయకులపైన ఇది సత్యాగ్రహమటా సబ్ కలెక్టరుగారు ప్రారంభించారట. ఇతలో సభలో గలభా జరిగింది. దానితో సభ మూసివేయి ఆయింది.

★

వెంకటగిరి.

శ్రీ పొట్టి పాపయ్యగారి నేతృత్వంలో వెంకటగిరిలో మార్చి 1 తేదీన జవ్వార్‌లాల్ చౌక్‌లో సత్యాగ్రహం చేశారు. చాలామంది జనంవచ్చారు. 5 నిమిషములో పైమువిచ్చి పోలీసువారు అందర్నీ వెళ్లిపొమ్మన్నారు. గుంపు చెదిరిపోయింది. సత్యాగ్రహిని అరెస్టుచేయలేదు.

★

శ్రీ రావిపాటి మహానందిచౌదరి.

వీరు కురుచేడులో మార్చి 17 వ తేదీన సత్యాగ్రహంచేస్తారు. వీరు నెల్లూరు జిల్లాబోర్డుసభ్యులు— జిల్లా కాంగ్రెసుసంఘానికి కార్యదర్శులలో నొకరు.

★

గోగులపల్లి.

శ్రీ చవనం ధర్మారెడ్డి, వారిధర్మపత్ని తిరుపాలమ్మగార్లు మార్చి 4 వతేదీన గోగులపల్లెలో ఉదయం 11 గంటలకు శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంవద్ద సత్యాగ్రహం చేసారు. ప్రారంభంలో శ్రీ కె. చిన్నయ్యగారుపన్యసించారు. పిదప వృద్ధదంపతులిర్వురూ యుద్ధవ్యతిరేక నినాదములు వేసారు. కాని అరెస్టు చేయనందున ఫిర్కాయాత్రీకులై పా॥ 4 గం॥ లకు ఆల్లూరుపవచ్చి సభనారభి 5 వ తేదీన నెల్లూరుకు వచ్చినారు.

గండవరంలో సత్యాగ్రహం.

25-2-41 తేదీ సాయంత్రం 5 ఘంటలకు శ్రీ వడియారం చాయప్ప, పోలా ఆప్పయ్య, బల్లా పరదేశిగారలు గండవరములో సత్యాగ్రహము చేసిరి. సభకు సుమారు 1000 మంది ప్రజలు హాజరైరి. సత్యాగ్రహులు యుద్ధప్రతికూల వాక్యములు పల్కి—నతదుపరి పోలీసువారు అరెస్టుచేసి కోవూరులో 10 గం॥ లవరకు రిమాండులోవుంచిరి.]



ఇంటినంతా గడగడ లాడిస్తున్న అడబిడ్డ దుర్గాబాయి-
శేషమాంబ - శ్రీరాజరాజేశ్వరి 'తల్లిప్రేమ'

నానవ్యతత్వం!!

తెలుసుకుంటారా?



అయితే యీ నెల,

22 తేదీన మీవూరు వస్తున్నా!

ఆచార్యులుగారూ!

మీరు తీసుకు వచ్చినకవి శ్రేష్ఠుడు "అతడు గోపాలకుం డితడుభూపాలకుం డెలమి
నాతని కన్న యితడె ఘనుడు" అని రాయలవార్ని, మీ ఉపదేశానుసారం ముఖస్తుతి జేస్తే అప్పటి
ఎడల కవిత్వమైందా??

"అతడు అంబకుమగం డితడు అమ్మకు మగం
డెలమి నాతనికన్న యితడె ఘనుడు"

అంటే నాది గంగిరెద్దు కవిత్వ మైందా?

ప్రభువులకు అహంభావం ఉద్దీపింపజేసే స్తోత్రపాఠాలతో కూడేనది సుకవిత్వమా?
నిర్భయంగా సత్యం నిరూపిస్తే అకవిత్వమా?

ఏది సుకవిత్వం?



★

రోహిణీవారి

సృష్టి

★

డైరెక్టరు

H. M. రెడ్డి

★

సీ॥ చల్లారిపోయిన జాతి రగుల్వోల్పి
చైతన్యమొనగూర్చు కైత, కైత
గతవీర్యమైన సంఘమును ప్రాణముపోసి
కదలింపగల్గిన కైత, కైత
దేశాభిమాన ముద్దీపింప జనుల క
ఖండ శక్తిఘటించు కైత, కైత

గీ॥ అట్టి కవితామతల్లి శీలాక్షరముగ
అర్థమధుర లక్షులైన జగతి
కల్లబొల్లి కల్పనలెల్ల కైతలగునే!

— నన్నపనేని రాజకుమారి

తెనాలి రామకృష్ణ యీనెల 22 న విడుదల.

Printer, Publisher, and Editor: N. V. Ramanayudu, Zamin Ryot Power Press, 165 Danduvari St. Nellore.